


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



జూబ్లీహిల్స్ నుండి అద్భుత విజయం చేజిక్కించుకున్న నవీన్ యాదవ్ ను అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మరియు మంత్రులు -హైదరాబాద్,నవంబర్ 14 (వార్తాప్రభ) :

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 227 | ది. 15-11-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 227 | Date : 15-11-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |

# ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

- అభివృద్ధి-సంక్షేమానికి సీఎం చంద్రబాబు రోల్ మోడల్
- విభజన తర్వాత ఏపీ అభివృద్ధికి చంద్రబాబు పూర్తి ఫోకస్ పెట్టారు
- భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలి... పెట్టుబడులు రావాలి
- రెండో రోజుల భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి
- రెండో రోజుల భాగస్వామ్య సదస్సును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే : కేంద్రమంత్రి పియూష్ గోయల్







**విశాఖపట్నం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని... పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాగంణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ..."ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామీ ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఈ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్‌ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయి. టెక్నాలజీ నాలెడ్జ్ డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇప్పుడు అనుకూల సమయం ఉంది. దీన్ని పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదం."అని ఉప రాష్ట్రపతి అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ..."30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ సదస్సు ప్రపంచ వాణిజ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నాను."అని ఏపీ గవర్నర్ అన్నారు.

**ఏపీలో పుట్టిన ప్రతి బిడ్డా అదృష్టవంతుడే: కేంద్రమంత్రి పీయూష్ గోయల్..** ఈ ప్రారంభోత్సవ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ..."ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైంది. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తాం.

# బీహార్‌లో ఎన్డీఏ ఘన విజయం..

## -సీఎం నితీష్ కుమార్‌కు ప్రధాని అభినందనలు



**పాట్నా,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బీహార్ లో ఎన్.డి.ఏ. అద్భుత విజయాన్ని నమోదు చేసింది. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని 'సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయం'గా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్ధాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ , కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది.

# అహంకారం, అసూయ తగ్గించుకోండి..

● అభివృద్ధికి అడ్డుపడకండి ● జూబ్లీహిల్స్ గెలుపుపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు..



**హైదరాబాద్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల భారీ మెజార్టీతో అద్భుత విజయం సాధించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ ఘన విజయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్ లో గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ లో విజయం అందించిన ప్రజలకు సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో గెలుపు కోసం కృషి చేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ కు సరైన ఫలితాలు రాలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్ పై నమ్మకం పెరుగుతోందన్నారు. గెలుపుతో పొంగిపోవడం, ఓటమితో కుంగిపోవడం కాంగ్రెస్ కు తెలియదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాటం చేయడం, అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమమే కాంగ్రెస్ పని తీరు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో కాంగ్రెస్ ను ప్రజలు ఆశీర్వదించారని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రజల తరపున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం. రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు జంట నగరాల నుంచే వస్తోంది. ఈ నగరాల ఆదాయాన్నే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు వాడుతున్నాం. హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. 2023 ఎలక్షన్ తర్వాత నుంచి ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఓట్ల శాతం పెరుగుతోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయంతో కాంగ్రెస్ కు బలం పెరిగింది.

**సోషల్ మీడియాలో విషప్రచారం చేశారు..** ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. హరీశ్ రావు అసూయ, కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. హరీశ్ రావు, కేటీఆర్.. మరో రెండేళ్లు ఓపిక పట్టండి. ప్రజా ఉద్యమాలు చేయండి, నిరసనలు తెలపండి. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు ఫేక్ ప్రచారాలు చేశారు. ప్రభుత్వంపై విష ప్రచారం చేశారు. డబ్బులు పెట్టి ఫేక్ సర్వేలు చేయించారు. కబ్జాల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు హైడ్రాను తీసుకొస్తే దానిపై దుష్ప్రచారం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్ రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. అనేక ప్రాజెక్టులకు అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన వంటి వాటికి అనుమతులు అడ్డుకుంటున్నారు. కిషన్ రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే బీజేపీకి బాగా ఓట్లు తగ్గాయి" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "కాంగ్రెస్ కు అండగా ప్రజలు నిలబడ్డారు. కాంగ్రెస్ ను ఆశీర్వదించి.. సంక్షేమం, అభివృద్ధిని చేయాలని సందేశం ఇచ్చారు. పోలైన ఓట్లలో 51 శాతం కాంగ్రెస్ కు వేశారు. 38 శాతం బీఆర్ఎస్ కు, 8 శాతం బీజేపీకి ఓట్లేశారు. ప్రజా తీర్పును మేము బాధ్యతగా తీసుకుంటాం. హైదరాబాద్ నుండి వస్తున్న ఆదాయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగిస్తున్నాం. అధికార, ప్రతిపక్షాల పాత్రపై ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు గుర్తించి గౌరవించాలి. ట్రిబుల్ ఆర్, మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, చెత్త సమస్య, చెరువుల రక్షణ, మూసీ అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాం. సోషల్ మీడియా ద్వారా దూషిస్తూ, అవహేళన చేస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు. అభివృద్ధికి బీఆర్ఎస్ అడ్డుపడుతోంది. సచివాలయానికి రావాలని కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నా. రాష్ట్ర ప్రయోజనాలు, రావాల్సిన వాటి కోసం కేంద్రంలో కిషన్ రెడ్డి సహకరించాలి. బండి సంజయ్, కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీలు సహకరించాలి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడొద్దు. ప్రతిపక్షాలు సంయమనం పాటించాలి. రెండేళ్లు ఓపిక పట్టండి. మూడో ఏట నుంచి రాజకీయం చేద్దాం. ఫేక్ న్యూస్, సర్వేల పేరుతో.. బురద జల్లారు.. ఇప్పుడు నిజాలు తెలిశాయిగా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# ప్రహరీ గోడ కూలి ఇద్దరు మృతి....ఒకరి పరిస్థితి విషమం

**పెనుగంచిప్రోలు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, గుమ్మడిదూరు గ్రామంలో శుక్రవారం విషాదం నెలకొంది. పెనుగంచిప్రోలు మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో దళిత వాడలో పెనువి షాదం అలుముకుంది. రోజు లాగానే గ్రామంలో ఉన్న కొంతమంది రోడ్డు మీదకు వచ్చి కూర్చొని ముచ్చట ఆడుతున్నారు. కానీ ఆ ముచ్చటే వారి పాలిట యమపాశంగా తయారయింది. గురువారం సైడ్ కాలవ కోసం అధిక లోతులో గుంట తీసి వదిలేశారు. గోడ భీమ్ కింద వరకు తీసి ఉండడం చేత పారి గోడ రోడ్డు మీదకు ఒరిగి కూచున వారిపై పాడటం తో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరి ఒకరు మార్గం మధ్యలో మృతి చెందారు. మరి ఒకరికి పరిస్థితి విషమంగా ఉన్నది.మృతుల వివరాలు కలపాల స్వరాజ్యం( 65)ఆకుల యేసు (47). ఘటన స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్, ఎంఆర్ఓ శాంతిలక్ష్మి, ఎండిఓ శీను తెలుగుదేశం పార్టీ నాయకులు పొన్నం బాలాజీ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అర్జున్ తెలిపారు.అలాగే మృత దేహాలను నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించారు.

# అభివృద్ధికి మార్గాలు ఇవే: సీఎం చంద్రబాబు




పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే రాష్ట్ర అభివృద్ధికి మూల స్తంభాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం



- లోపలి పేజీలలో

# బైకు ను ఢీ కొట్టిన ట్రాక్టర్

● యువకుడు అక్కడికక్కడే మృతి.మరొకరికి గాయాలు ● గణపవరం వద్ద జరిగిన ఘటన



**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ఎదురుగా వెళ్తున్న బైక్ ను ట్రాక్టర్ ఢీ కొట్టడంతో బైకు తోలుతున్న యువకుడు రక్త గాయలతో అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ పై వెనక కూర్చున్న వ్యక్తికి గాయాలైన ఘటన ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,గణపవరం గ్రామ శివారు ఆర్ అండ్ బి రహదారిపై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం జి.కొండూరు మండల పరిధిలోని కోడూరు గ్రామ శివారు గరువు మాలపల్లికి చెందిన మిక్కిలి సమీర్(21) తన బాబాయి మిక్కిలి పాపారావు ను బైక్ పై ఎక్కించుకొని అడవినెక్కలం వెళ్లే క్రమంలో గణపవరం గ్రామం వద్ద ఎరువు లోడుతో వెళుతున్న ట్రాక్టర్ (చంద్రాల గ్రామానికి చెందిన ట్రాక్టర్) పక్కన వెళుతున్న సమీర్ బైక్ ను ఢీ కొట్టింది. దీంతో బైకు అదుపుతప్పి కింద పడింది. బైక్ నడుపుతున్న సమీర్ ట్రాక్టర్ వెనుక టైర్ కింద పడి తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.పాపారావు కు గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు మైలవరం స్టేషన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు.సమీర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**గరువు మాలపల్లి లో విషాదఛాయలు:** సమీర్ మృతితో గరువు మాలపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. తల్లిదండ్రులు వృద్ధులు కావడంతో కుటుంబ భారం అంతా సమీర్ పైనే పడింది.సమీర్ డైలీ కూలి పనికి వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అతనికి ఒక సోదరి ఉంది.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి :** బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గరువు మాలపల్లి కి చెందిన బాధిత కుటుంబ సభ్యులు,బంధువులు మైలవరం పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం బైఠాయించారు.సమీర్ మృతి తో అతని కుటుంబం రోడ్డున పడిందని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**దస్తావేజు పోయినది**

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, దుర్గాపురం, రజకవీధి, డోరు నెం.24-24-24 కాపురస్తుడు చిక్కవరపు సాంబశివరావు గారి కుమారుడు చిక్కవరపు సుందరయ్య అను నా పేరిట ది.07-04-2014వ తేదీన నున్న సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన దస్తావేజు నెం.853/2014 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్ మా ఇల్లు మారే సందర్భంలో ది.15-08-2025వ తేదీన పోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.8106206505

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కూకట్‌పల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తో కూకట్ పల్లి డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందుల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చౌరస్తా లో సంబరాలు ఘనంగా జరిగాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం గెలుపు అనంతరం కాంగ్రెస్ శ్రేణులు ఒకరికొకరు మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చి ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి,ప్రగతి నగర్ అధ్యక్షులు విష్ణు,మందుల శివకుమార్, సోపాన్ రావు,ఉదయ్,మీరాజ్,పరశురాం శ్రీనివాస్ రెడ్డి,బాలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుదాం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):**విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాలలు ఉపాధ్యాయులుగా వేషధారణలో విద్యార్థులకు చదువును భోదించిన విధాన్ని స్వయంగా పాఠశాల గదులలో కూర్చుని వీక్షించారు.అనంతరం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.అనంతరం పాపిరెడ్డి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు,భారతదేశానికి తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మదర్ సేవా సమితి 20వ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆట వస్తువులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ 14న మనం బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు.నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం,పిల్లలపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు. నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు"అన్నారు అందుకే మనం బాగా చదవాలి,మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి,సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య,మంచి విలువలు,మంచి ఆచరణతో ముందుకు సాగుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ కొండల్ రెడ్డి,జెడ్.పి.హెచ్.ఎస్ శేరిలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,పాపిరెడ్డి నగర్ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్,ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి,బల్వంత్ రెడ్డి, వీరేశం,శ్రీనివాసలు సుమలత, విమల కుమారి మరియు స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి,సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్,కే రమేష్,కుమార్, ప్రవీణ్,దామోదర్,నర్సింహా, రాజు,మల్కయ్య, నర్సింహా,నాందేవ్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా రామం లో బాల కళాకారులతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పా రామం లో బాలల దినోత్సవం సందర్భంగా శుక్ర వారం బాలక ళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయి.నల్లమోలు శ్రీలత శశిహాయ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో సకల దేవతశ్లోకాలు, అలరిపు,పుష్పాంజలి,అంశాలను అధిత్రి,సంహిత,శ్రీనిక,అనన్య,రితిక మొదలైన వారు ప్రదర్శించారు. అర్చన మిశ్ర శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శనలో గురు వందన,గణేష్ వందన,తీన్తాల్ అంశాలను దృశ్య,నిత్య,ట్విషా,డివిష మొదలైన వారు ప్రదర్శించారు మరియు సాహితి అజ్జరపు శశిహ్య బృందం భరతనాట్య ప్రదర్శనలో మూషిక వాహన,బ్రహ్మమొక్కటే,లాలీ క్రిష్ణయ్యా,మంగళం అంశాలను హంవీక,భవజ్ఞ,నిహారిక,తాన్విహ,చరిత,వర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

## నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలు!!

- విద్యార్థులు టీచర్లు కావడం ఒక మధుర అనుభూతి
- ప్రతి విద్యార్థి జీవితంలో చిల్డ్రన్స్ డే సంథింగ్ స్పెషల్
- బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలు అని బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సంధ్యారాణి హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ....... చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులు టీచర్లు కావడం ఒక మధుర అనుభూతి అని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో చిల్డ్రన్స్ డే సంథింగ్ స్పెషల్ అని తెలిపారు. విద్యార్థులు టీచర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అనురాగ్ లో ఉత్సాహంగా బాలల దినోత్సవము









**కాప్రా, నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రు పుట్టిన రోజు సందర్భముగా జరుపుకునే బాలల దినోత్సవము (బాల దివస్) ను శుక్రవారం ఘనంగా, ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఉదయం 11.00 గంటలకు డా. రామ్, శ్రీమతి బిందు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమమును ఆరంభించారు."ప్రతి బిడ్డకు, ప్రతి హక్కు" అనేది 2025 నాటి థీమ్ అని మరియు మనమందరం పిల్లల సంక్షేమం, విద్య మరియు ఆరోగ్యాన్ని కాపాడటానికి అందరమూ కలిసికట్టుగా కృషి జరపాలని మరి ప్రత్యేకముగా ఈ ప్రత్యేక అవసరాల పిల్లల గురించి ఆలోచన చేయవలసిన ఆవశ్యకతఎంతయినా ఉన్నదని ఈ సందర్భముగా డాక్టర్ రామ్ తెలిపారు. పిల్లల హక్కులు,రక్షణ మరియు ఆరోగ్యసంరక్షణలోనూ, పోషక ఆహారమును అందించడము లోను ప్రభుత్వాలు మరియు ఇతర సంస్థల పాత్ర శ్లాఘించ తగిన దని డా రామ్ అన్నారు . ఈ సందర్భముగా మానసిక దివ్యాంగులలో సంతోషమును మరియు ఉత్తేజము కలిగే లగత మూడు రోజుల ను%శీ%డి దివ్యాంగులకు వివిధ ఆటపోటీలను నిర్వహించారు. స్కూల్



ఆవరణలో ఇన్డోర్ గేమ్స్ అయినటువంటి డ్రాయింగ్, త్రెడింగ్ బిడ్స్, బకెట్ ఇన్ ది బాల్, బాటిల్ షూట్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. మరియు అవుట్ డోర్ గేమ్స్ అయినటువంటి క్రికెట్, టెన్ని కయిట్, స్కిప్పింగ్ ,ఫుట్ బాల్ మరియు మ్యూజికల్ చైర్ ఎంపైర్ లయన్స్ ది క్రికెట్ టర్ఫ్ నందు ను నిర్వహించారు.ఈ రోజు మొత్తము పిల్లందరూ ఆట పాటలతో మరియు సంగీత కార్యక్రమాలలో ఆనందముతో పాల్గొన్నారు .పోటీలలో గెలుపొందిన విజేతలకు మరియు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను డా. రామ్ అందచేశారు.

# ర్యాగింగ్ ఒక పైశాచిక బుద్ధి!!

- ఆశలు, ఆశయాలకు అడ్డంకి
- స్నేహ భావంతో కలిసి మెలసి విద్యనభ్యసించాలి
- చట్ట ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హం
- అత్యవసర సమయంలో డయల్ 100 చేయండి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**ర్యాగింగ్ ఒక పైశాచిక బుద్ధి అలాగే విద్యార్థుల యొక్క ఆశలు, ఆశయాలకు అడ్డంకి అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు పోలీస్ కమిషనర్. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.......ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం



ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే లెక్చరర్లకు తెలపాలని సూచించారు. చట్టాన్ని తెలుసుకొనిమసులు కోవడం మూలంగా భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండవచ్చన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి స్టూడెంట్స్ పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సాహానికిపోయి జైలుపాలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. చట్ట ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమని అన్నారు. సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్కు పాల్పడటం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, గోదావరిఖని ఏసిపి, లెక్చరర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# దేశ పురోగతిలో ఎన్టీపీసీ!!

- విజయాల అనుభవంతో భవిష్యత్తు లక్ష్యాలను చేరుకుంటాం
- ఎన్టీపీసీలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
- సామాజిక బాధ్యతతో సేవలను మరింత విస్తరిస్తాం
- నాణ్యమైన విద్యుత్తును బాధ్యతాయుతంగా అందిస్తాం
- ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** దేశ పురోగతిలో ఎన్టీపీసీ పాత్ర కీలకం అని, సంస్థ విజయాల అనుభవంతో భవిష్యత్తు లక్ష్యాలను చేరుకుంటాం అని ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో రామగుండం ఎన్టీపీసీ 48 వసంతాల



వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్యఅతిథిగా హాజరై కలర్ బెలూన్లను గాలిలోకి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఈడి సమంత మాట్లాడుతూ..... సామాజిక బాధ్యతతో సిఎస్ఆర్ సేవలను మరింత విస్తరిస్తాం అని తెలిపారు. నాణ్యమైన విద్యుత్తును బాధ్యతాయుతంగా దేశానికి అందిస్తాం అని అన్నారు. పచ్చని రేపటికి శక్తినివ్వడం రామగుండం ఎన్టీపీసీ సంస్థ యొక్క 48 సంవత్సరాల పురోగతి అని తెలిపారు. సంస్థాగత వృద్ధి, విద్యుత్ రంగంలో ఎన్టీపీసీ ఉద్యోగుల, కార్మికుల సహకారాన్ని గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తిలో సంస్థ సాధించిన పురోగతిని, ఆవిష్కరణలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అన్ని విభాగాల హెచ్వోడీలు, జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ ఘన విజయం... ప్రజా ఆశీర్వాదానికి నిదర్శనం..



**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

**ఎల్బీనగర్/ వార్తాప్రభ(నవంబర్.14):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 మెజార్టీతో అద్భుత విజయాన్ని నమోదు చేశారు.ఈ ఫలితంతో రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..,ప్రజలకు చేరువైన అభివృద్ధి,సంక్షేమ పథకాలపై నమ్మకమే ఈ భారీ మెజార్టీకి కారణమన్నారు. ప్రతిపక్ష ఆరోపణలను ప్రజలే ఖండించారని, నిజాయితీ గల పాలనకు వచ్చిన మద్దతుగా ఈ తీర్పు నిలిచిందని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## నో నీడ్ ర్యాగింగ్!!

**నీడ్ ఓన్లీ ఫ్రెండ్ షిప్, ఎడ్యుకేషన్**

**గోల్డెన్ కెరియర్ కోసం గుడ్ హ్యాబిట్స్ అలవాటు చేసుకోండి**

**అవగాహనతో ర్యాగింగ్ వంటి సామాజిక వ్యాధిని తరిమికొట్టండి**

**సిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్**






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** నో నీడ్ ర్యాగింగ్, నీడ్ ఓన్లీ ఫ్రెండ్ షిప్, ఎడ్యుకేషన్ అని మెడికల్ విద్యార్థులకు హితబోధ చేశారు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్. ఈ మేరకు శుక్రవారం సిమ్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. యువత ఆరోగ్యవంతమైన జీవితం గడిపితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చెడు ఆలోచనలు, చెడు అలవాట్లు యువత భవిష్యత్తును అంధకారం చేస్తాయన్న విషయాన్ని గ్రహించాలని కోరారు. ర్యాగింగ్ వంటి సామాజిక వ్యాధిని తరిమికొట్టడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు ర్యాగింగ్ కు గురైనట్లయితే తక్షణమే లెక్చరర్లకు, ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మోడీ పాలనపై విశ్వాసమే బీహార్ రిజల్ట్!!

- బీహార్ ఎన్నికల్లో విజయంపై సంబరాలు
- దేశ రక్షణ, ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం
- ఎన్నిక ఏదైనా కమలమే వికసిస్తుంది
- రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** మోడీ పాలనపై విశ్వాసమే బీహార్ రిజల్ట్ అని రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంధ్యారాణి హాజరై బాణాసంచా కాల్చారు. మిఠాయి పంచిపెట్టారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ...... దేశ రక్షణ, ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం అని అన్నారు. దేశంలో, రాష్ట్రాలలో ఎన్నిక ఏదైనా కమలమే వికసిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, రమేష్, కృష్ణ, రవీందర్, వీరేశం, పద్మ, రాజ్ కుమార్, భూమయ్య, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ ఆఫీస్ వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు..

**కీసర, నాగారం, నవంబర్ 14:(వార్తా ప్రభ)**

# ఎడిటోరియల్

## పవన్ దూకుడు.. ఫలితం త్వరలోనే.. !

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పలు అంశాలపై నిశితంగా దృష్టి పెడుతున్నారు. తన శాఖలకు సంబంధించే కాకుండా.. తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ శాఖలకు సంబంధించి కూడా ఆయన పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పరిణామాలు.. వెలుగు చూస్తున్న అ క్రమాలపై పవన్ ఓ కన్నేస్తున్నారు. ఈ క్రమంలోనే బియ్యం అక్రమ రవాణా సహా.. అటవీ సంపద అక్ర మాలు.. పంచాయతీ నిధులు వంటివాటిపై దృష్టి పెట్టారు. గతంలో బియ్యం అక్రమ రవాణాపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం తరలి పోకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదేసమయంలో రేషన్ మాఫియా పై ఉక్కుపాదం మోపుతున్నట్టు కూడా ప్రకటించారు. ఇక, ఇప్పుడు అటవీ సంపద, భూములు, ముఖ్యంగా ఎర్రచందనం వంటి వాటిని సీరియస్‌గా తీసుకున్నారు. అయితే.. ఇక్కడే పలు సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. పవన్ ఇప్పటి వరకు ఆగ్రవేశాలు ప్రదర్శించినా.. వాటి లో రిజల్ట్ మాత్రం కనిపించలేదు. తాజాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కార్నర్ చేస్తున్నారన్న వాదన వైసీపీ నుంచి వినిపిస్తున్న నేపథ్యంలో పవన్ ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు.. ఇచ్చిన ఆదేశాలతో ఏమేరకు సక్సెస్ అయ్యారన్నది ప్రశ్న. అయితే..గతంలో సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపి.. పోసాని కృష్ణ మురళి సహా అనేక మందిని లైన్‌లోకి తీసుకువచ్చినట్టే.. ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కు లకు చెక్ పెడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.అదేవిధంగా రేషన్ అక్రమాలకు సంబంధించిమాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా అప్పట్లో చ ర్యలు తీసుకున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో అక్రమాలు దారిలో పడ్డాయి. ఇలానే ఇప్పుడు దృష్టి పెట్టిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇతర నేతల మాదిరిగా పవన్ తొందర పడే మనస్తత్వం లేదని. ముందుగా అధ్యయనం చేసి.. నెమ్మదిగా కార్యాచరణను ప్రారంభిస్తారని అంటున్నారు. చివరకు అక్రమార్కులకు చుక్కలు చూపించడం ఖాయమని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## యాదవ కార్తీక వన సమారాధన బ్రోచర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**కార్తీక మాసం సందర్భంగా మైలవరం నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం కార్యక్రమాన్ని ఈనెల 16 ఆదివారం మైలవరం మండలం కుంటముక్కల మామిడి తోటలో ఏర్పాటు చేశారు. కార్తీక వన సమారాధన కరపత్రాన్ని కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర జౌళి మరియు చేనేత, బిసి వెల్ఫేర్ శాఖా మంత్రి ఎస్.సవిత యాదవ్,చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య యాదవ్ విశిష్ట అతిథులుగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొననున్నారని తెలిపారు.కావున మైలవరం నియోజకవర్గం యాదవ సోదరీ, సోదరీమణులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు యాదవ్, గొల్లపూడి యాదవ సంఘం సెక్రటరీ నగుళ్ళ నాంచారయ్య యాదవ్,పల్లా ఆదినారాయణ యాదవ్, క్రాంతి యాదవ్, పాల్గొన్నారు.

## అవసరమే




నెమ్మదినిచ్చు ధ్యానము
కీర్తి తెచ్చు జ్ఞానము
కొన్ని సమయాల్లో
అవసరమే మౌనము
శ్రేష్టమైన దానము
శుద్ధమైన హృదయము
రెండూ ఉన్నతమే
బ్రతుకులో అవసరమే
పదిమందికి సాయము
పేదోళ్లకు న్యాయము
అనిశంబు అవసరమే
సజ్జనుల స్నేహమే
పనికిరాని వాదము
మితిమీరిన గర్వము
అత్యంత ప్రమాదము
మానుకొనుట అవసరమే

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా మిల్క్ యూనియన్ విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించి సహకార వారోత్సవాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు యడ్లపాటి రఘునాథ్ బాబు మాట్లాడుతూ, "నిజమైన సహకార భావాలతో నడిచే సంస్థలో సహకార వారోత్సవాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు. సహకార రంగంలో సంస్థలు ఎలా అభివృద్ధి చెందుతాయో, సభ్యులు ఎలా లాభపడతారో, రైతుల ఆర్థిక స్థితి ఎలా మెరుగుపడుతుందో నిరూపించిన సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని కొనియాడారు.ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ సమిష్టి కృషి, పారదర్శకత, పరస్పర నమ్మకం వంటి విలువలతోనే సహకార వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. సహకారంతోనే సమృద్ధి సాధ్యపడుతుంది అన్ని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారం తో సహకార వ్యవస్థ లు మరింత బలోపేతం అవుతాయని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ మే నేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , అఖిల భారత్ సహ సంపర్క్ ప్రముఖ్ అడ్డూరి శ్రీనివాస రావు, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సగ్గుర్తి శ్రీనివాసరావు , సహకార భారతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. వెంకట్, ప్రభాత సహకార భారతి నరసయ్య , కృష్ణా మిల్క్ యూనియన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైనీ ఆఫీసర్లు







**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పటమట రెల్లిస్ కాలనిలో ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైని ఆఫీసర్లు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ తో పటమట లోని రెల్లిస్ కాలనీ, ఆటోనగర్, అజిత్ సింగ్ నగర్ ప్రాంతాలన్నీ పర్యటించారు. ముందుగా స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు, స్వయం సహాయక బృందాల వ్యాపార కేంద్రాలను వీక్షించారు. అందులో భాగంగా రాగ మిత్ర మహిళా సమాఖ్య లోని కె. రాజకుమారి చేస్తున్న విస్తరాకుల వ్యాపారం, వి.ఝాన్సీ రాణి చేస్తున్న వాటర్ ప్లాంట్ వ్యాపారం ను సందర్శించి వారితో మాట్లాడారు. పటమట లోని అన్న క్యాంటీన్ ను సందర్శించారు.తదుపరి అజిత్ సింగ్ నగర్ లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వీధి కుక్కలకు అనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు, వ్యర్థపదార్థాల నుంచి సంపదను సృష్టించే అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లోని వివిధ ప్లాంట్ల గురించి ప్రజలకు విజ్ఞానం కలిగించే కేంద్రం రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కీలకమైన కేసుల్లో సాక్షులను చంపిన చరిత్ర వైసిపి దొంగల ముఠాది

**● టీటీడీ పరకామణి చోరీ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ ది ముమ్మాటికీ హత్యే. ● పరకామణి చోరీ అంశంలో టీటీడీ మాజీ చైర్మన్లు వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు ● సిట్ విచారణకి హాజరు అయితే వాస్తవాలు బయటపడతాయన్న ఉద్దేశంతోనే కరుణాకర్ రెడ్డి ,సుబ్బారెడ్డి వెనుక ఉన్న దొంగల ముఠా ఈ హత్య చేసారు. ● వై.ఎస్ వివేకా హత్యని గుండె పోటు అని చెప్పినట్టే సతీష్ కుమార్ ది ఆత్మహత్య అని కరుణాకర్ రెడ్డి నంగనాచి డ్రామాలు మొదలెట్టాడు. ● సతీష్ కుమార్ ముఖంపై రాళ్లతో కొట్టినట్లు ఆనవాళ్లు వున్నాయని సమాచారం అందుతువుంది. ● పోస్ట్ మార్టం అనంతరం ఈ హత్యకు సంబంధించి మరిన్నీ వాస్తవాలు బయటపడతాయి ● మీడియా సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ : టీటీడీ పరకామణిలో రవికుమార్ అనే ఉద్యోగి దొంగతనం చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏవీఎస్వో. సతీష్ కుమార్ శుక్రవారం తాడిపత్రి సమీపంలోని రైలు పట్టాలపై విగత జీవిగా పడివున్నాడని దీని వెనక టీటీడీ మాజీ చైర్మన్లు వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిల దొంగల ముఠా వుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. టీటీడీ పరకామణి చోరీ కేసులో కీలక సాక్షి సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ గుంతకల్లు నుంచి తిరుపతిలోని సిట్ కార్యాలయానికి విచారణ నిమిత్తం బయలుదేరిన సతీష్ కుమార్ తాడిపత్రి సమీపంలోని రైలు పట్టాలపై విగత జీవిగా పడివున్నాడని, ఇది ముమ్మాటికీ హత్యేనని, ఆత్మహత్య కాదన్నారు. సిట్ విచారణలో సతీష్ కుమార్ వాస్తవాలు వెల్లడిస్తే ఎక్కడ తమకి ఉచ్చు బిగుస్తుందోననే భయంతో అప్పటి టిటిడి మాజీ చైర్మన్లు వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిల దొంగల ముఠా చేత అత్యంత కిరాతకంగా హత్య చేయబడ్డాడని మండిపడ్డారు. ఈ మాట చెప్పటం వెనక ప్రధాన కారణం ఏమిటంటే అప్పటి పరకామణి చోరీ అంశంలో కీలకపాత్ర పోషించినటువంటి వ్యక్తులు వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డేనని, వీరిద్దరూ వున్న సమయంలోనే ఈ చోరీ ఉదంతం బయటపడటం, తర్వాత లోక్ అదాలత్ లో రాజీ కుదరటం జరిగిందని స్పష్టం చేశారు. వై.వి సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ గా వున్నప్పుడు 2023 జూన్ 19వ తేదీన నిందితుడి రవికుమార్ కి సంబంధించిన కొన్ని ఆస్తులు టీటీడీకి ఇస్తున్నట్లు తీర్మానం చేశారు. ఆగస్టు 2023లో భూమన కరుణాకర్ టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న నెలరోజుల్లోనే సెప్టెంబర్ నెలలో లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చి నిందితుడి రవికుమార్, సతీష్ కుమార్ లతో సంతకాలు చేయించారని, ప్రత్యేకంగా సతీష్ కుమార్ పై ఒత్తిడి తీసుకువచ్చి బలవంతంగా లోక్ అదాలత్ లో రాజీ చేయటం జరిగిందని, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎమ్.గిరిధర్ రావు గతేడాది 25- జూలై 2024 తేదీన నివేదిక ఇవ్వటం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి సొంత బాబాయి వై.ఎస్.వివేకానంద రెడ్డి గొడ్డలి పోటుతో కిరాతకంగా హత్యకు గురైతే దాన్ని గుండె పోటుగా మార్చి ప్రజలను, చట్టాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారని వై.సి.పి నాయకులంతా పెద్ద ఎత్తున డ్రామాలు ఆడారని అలాగే సతీష్ కుమార్ హత్య విషయంలో భూమన కరుణాకర్ రెడ్డి సిట్ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడంటూ మీడియా ముందుకు వచ్చి నంగనాచి డ్రామాలు ఆడుతున్నాడని, అసలు భూమన కరుణాకర రెడ్డి ఇది ఆత్మహత్యే అంటూ ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. నిజంగా సిట్ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వుంటే గతంలో నిర్భయంగా సిట్ ముందుకు హాజరై కీలక విషయాలు ఎలా వెల్లడిస్తాడని, ఇదంతా కేవలం ప్రజలను, చట్టాన్ని దారి మళ్లించటానికే కరుణాకర్ రెడ్డి ఆడుతున్న నాటకాలని, దీన్ని ఎవరు నమ్మే పరిస్థితి లేదన్నారు. గతంలో పరిటాల రవి హత్య కేసులో కీలక సాక్షిగా వున్నటువంటి మొద్దు శీను, పట్టోళ్ల గోవర్ధన్, అలాగే వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక సాక్షి అయినటువంటి, కసుమూరి శ్రీనివాస్ రెడ్డి, డ్రైవర్ నారాయణ, ఈసీ గంగిరెడ్డి, గంగాధర్ రెడ్డులను హత్యలు చేసిన చరిత్ర వైసిపికి వుందన్నారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం సతీష్ కుమార్ ముఖం పై, శరీరం భాగాలపై రాళ్లతో కొట్టినట్లు ఆనవాలు వున్నాయని, పోలీసుల పోస్టు మార్టం అనంతరం మరిన్నీ వాస్తవాలు బయటపడతాయని అన్నారు.. పోలీసులు దీన్ని హత్య కోణంలో విచారణ చేయాలని కోరారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంలో ఆధారాలతో సహా బట్టబయలు అయినట్లు సతీష్ కుమార్ హత్య విషయంలో కూడా వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ఒక పాపాన్ని కప్పి పుచ్చుకోవటానికి మరికొన్ని పాపాలు చేస్తూ ముందుకు వెళుతున్నారని , ఇప్పుడు ఆ పాపాలు పండాయని ఈ నర రూపరాక్షసులకీ తప్పకుండా శిక్ష పడుతుందని, వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తేల్చి చెప్పారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**పెనుగంచిప్రోలు, నవంబర్ 14( వార్త ప్రభ)** ప్రపంచంలోనే శాంతి దూతగా పిల్లలతో చాచా అని పిలిపించుకున్న నాయకుడిగా మన దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చరిత్రలో నిలిచిపోయారని ఎస్ ఎస్ పి ఎం బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ముక్కా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు వేగినేటి వెంకటరమణ నిర్వహణలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలీన దేశాల ఏర్పాటు గురించి, పంచశీల సూత్రాల గురించి సత్యనారాయణ పిల్లలకు వివరించారు. ఉపాధ్యాయులు పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు వారి సొంత ఖర్చులతో పిల్లలందరికీ ప్రత్యేకంగా స్వీట్లు, పండ్లను తెప్పించి మధ్యాహ్న భోజన సమయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివి రమణ, బి రాఘవరావు, నల్లూరి పద్మ, పి ఉష ప్రమీల, త్రివేణి, స్వర్ణలత, స్వాతి శిల్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అనధికార కట్టడాల తొలగింపు






**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనధికార కట్టడాలను తొలగించామన్నారు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ శుక్రవారం కార్మెల్ నగర్ వద్ద గల అనధికార కట్టడాలను విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని అందులో భాగంగా అనధికార షెడ్డును అధికారులు తొలగించారని, భవన నిర్మాణం చేసుకోవాలంటే ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలని అన్నారు.

## అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'షీబా'కు అంత్యక్రియలు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమిషనరేట్ నందు సుమారు 8 సంవత్సరాల పాటు స్నీఫర్ డాగ్ గా విశేష సేవలందించి, శుక్రవారం అనారోగ్య కారణాలతో పోలీసు డాగ్ 'షీబా (9 )' తుదిశ్వాస విడిచింది. ఈ నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు పోలీసు డాగ్ షీబా మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన షీబా భౌతికకాయానికి సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, ఎ.సి.పి. కృష్ణం రాజు, హెడ్ క్వాటర్ ఎ.సి.పి. ప్రేమ్ కుమార్ , ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు పోలీసు డాగ్ షీబా పార్థీవ దేహానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.పోలీస్ జాగిలం " షీబా " ఇది లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందినది. ఇది డిసెంబర్ 12-2016వ తేదీన జన్మించింది. దీన్ని మంగళగిరి శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.హెచ్.సి-1386, డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్స్ప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించడం,8 సంవత్సరాల పాటు షీబా తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించుట ద్వారా వివిధ బందోబస్తులలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించిన షీబా శుక్రవారం అనారోగ్య కారణాల రీత్యా తుదిశ్వాస విడిచింది

## క్యాంపస్ సెలక్షన్స్ కి కేబీఎన్ విద్యార్థుల ఎంపిక



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 14:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాత పరీక్ష ఇంటర్వ్యూ తదితర విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ విద్యార్థులు వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్ లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి అని చెప్పారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ కంపెనీలో తమ విద్యార్థిని జి. వైష్ణవి ఎనిమిది లక్షల రూపాయల ప్యాకేజీ తో ఎంపికైందన్నారు. ఏషియన్ పెయింట్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలో శ్రీరంగ రాజభట్టర్, జి చిరంజీవి రూ.6.3 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులకు కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, రీజనింగ్ తదితర అంశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్ రమేష్, అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రమేష్ విద్యార్థులను అభినందించి సత్కరించారు.

# అమరావతి కి మరింత వన్నె

- భవానీ ద్వీపానికి పీపీపీ పద్ధతిలో అభివృద్ధి
- పచ్చదనానికి అధిక ప్రాధాన్యం
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి

కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపానికి నూతన శోభ చేకూరనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ద్వీపాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ ద్వీపాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. అమరావతి ప్రాంతానికే వన్నె తీసుకు వచ్చేలా ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. విశ్వనాథ్ అవెన్యూస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు భవానీ ద్వీపం అభివృద్ధి బాధ్యతలను అప్పగించనున్నారు. ద్వీపంలో అభివృద్ధి పనులు చేపట్టేలా భూమిని కేటాయించారు. భూ కేటాయింపులకు సంబంధించి ఏపీ క్యాబినెట్ సమావేశంలోను కూడా తీర్మానం చేశారు. పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు అందరినీ మెప్పించేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.ప్రపంచ స్థాయి ప్రమాణాలతో: పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నారు. ద్వీపానికి వచ్చిన వారు రోజంతా సంతోషంగా గడిపే విధంగా వివిధ రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. భవానీ ద్వీపానికి సంబంధించి ఏ విధమైన అభివృద్ధి పనులు చేపట్టానున్నారనే విషయమై డిజైన్లను సైతం ప్రభుత్వ పెద్దలకు, ఏపీ పర్యాటక శాఖ అధికారులకు అందజేశారు. ఈత కొలనులు, క్రీడామైదానాలు, ప్రార్థనా మందిరాలు, చిన్నారులు, పెద్దల కోసం అడ్వెంచర్ స్పోర్ట్స్, మొదలైనవి వాటిని ఏర్పాటు చేయనున్నారు. హెూటల్, రెస్టారెంట్లు, స్లైడర్, చిన్నారులు, పెద్దలు, వేవ్ పూల్స్, కేఫ్, స్నోపాయింట్, ఫన్ ఫ్యాక్టరీ, అడ్వెంచర్ స్పోర్ట్స్, కిడ్స్ జోన్, ఉద్యానాలు, గోకార్డింగ్, బుగ్గీ స్టేషన్, బ్యాడ్మింటన్ కోర్టులు, రోప్ కోర్స్, జిప్‌లైన్, 360 సైకిల్ మొదలైన వాటిని ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రక కట్టడాల నమూనాలతో కూడిన మినీ వరల్డ్ ప్రాంతం ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు.

**భవానీద్వీపంపై ప్రత్యేక దృష్టి** : కృష్ణా నదిలోని భవానీ ద్వీపాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులను చేపడతున్నారు. భవానీ ద్వీపం అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల్లో భాగంగానే ఇటీవల బోటులో ప్రయాణించి వెళ్లి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చారు ఇప్పటికే పర్యాటకుల కోసం ద్వీపంలో ఏర్పాటు చేసిన బోటింగ్ కేంద్రాలు, సెల్ఫీ పాయింట్లు, మేజ్ గార్డెన్లను సందర్శిస్తున్నారు. ఆలయ, ఎకో పర్యాటకానికి పుష్కలంగా అవకాశం ఉందని, కొత్త సర్క్యూట్లను అభివృద్ధి చేయడం పై ప్రత్యేకత దృష్టి పెడుతున్నారు.

**సరికొత్త అనుభూతి ఇచ్చేలా** : ప్రకృతి వనరులను ఉపయోగించుకొని ఇప్పటివరకూ లేని విధంగా సరికొత్త అనుభూతి ఇచ్చేలా ప్రాజెక్టుల రూపకల్పన పై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడలోని గాంధీహిల్, బాపూ మ్యూజియం, అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం, మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న, కొండపల్లి ఖిల్లా వీటన్నింటినీ దశల వారీగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అదే విధంగా ఆలయ, ఎకో పర్యాటక సర్క్యూట్లను అభివద్ధి చేయడంతో పాటు సందర్శకులు ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు వీలుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటున్నారు.

**భవానీ ద్వీపంలో జలక్రీడల ఏర్పాటుకు సన్నాహాలు** : కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలో భారీఎత్తున వండర్‌లా, వాటర్ వరల్డ్, అమ్యూజ్‌మెంట్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గత కొన్ని నెలల నుంచి జలక్రీడల్లో దేశంలోనే ప్రసిద్ధి చెందిన సంస్థల ప్రతినిధులు వచ్చి ద్వీపాన్ని పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి సైతం తాజాగా ఓ సంస్థకు చెందిన బృందం ద్వీపాన్ని సందర్శించింది. దేశంలో మంచినీటి సరస్సు మధ్యలో ఉన్న ద్వీపాలు చాలా అరుదు. అవి ఉన్నా కూడా నగరాలకు దూరంగా ఎక్కడో ఉంటాయి. కానీ విజయవాడ నగరానికి సమీపంలో కృష్ణా నదిలో భవానీ ద్వీపం ఉండడం పర్యాటకంగా కలిసొచ్చే అంశం. అందుకే ఈసారి ఈ కేంద్రంగా దేశీయంగా సందర్శకులను రప్పించేలా జలక్రీడల ఏర్పాటుకు భారీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రకాశం బ్యారేజీకి ఎగువన 133 ఎకరాల్లో భవానీ ద్వీపం విస్తరించి ఉంది. టూరిజం శాఖ ఆధ్వర్యంలో 50 ఎకరాల వరకూ అభివృద్ధి చేశారు. 2019కి ముందు వరకూ భవానీ ద్వీపంపై అప్పటి చంద్రబాబు ప్రభుత్వం భారీగా ఖర్చు చేసి సౌకర్యాలను కల్పించింది. కానీ ఆ తర్వాత ఐదేళ్లు వైఎస్సార్సీపీ పాలనలో పూర్తిగా భవానీ ద్వీపాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో సందర్శకులు సైతం తగ్గిపోయారు. ప్రస్తుతం మళ్లీ ద్వీపంపై కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. దేశంలోని ఆరు ప్రముఖ సంస్థల ప్రతినిధులు భవానీ ద్వీపాన్ని ఇప్పటివరకూ పరిశీలించారు. ఇక్కడ ప్రకృతి సహజ పరిస్థితులేంటి?, ఎంత స్థలం ఉంది? ఎలాంటి జలక్రీడలు, అమ్యూజ్‌మెంట్ పార్కులను ఇక్కడ పెడితే లాభదాయకమనే అంశాలను ప్రధానంగా ఈ సంస్థల ప్రతినిధులు పరిశీలిస్తున్నారు.



**-ఇస్కా రాజేష్ బాబు ,**
సీనియర్ జర్నలిస్ట్ , 93973 99298

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ యూనిటీ మార్చ్ ర్యాలీ



**మచిలీపట్నం నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్దార్ వల్లభాయ్ పటేల్ మహెూన్నతుడని కొనకళ్ళ నారాయణ అన్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో బుధవారం"సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ యూనిటీ మార్చ్" ర్యాలీను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమచిలీపట్నం మాజి పార్లమెంట్ సభ్యులు, ఎపి యస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని జిల్లా పరిషత్ హాలు నుండి కోనేరు సెంటర్ వరకు పెద్ద ఎత్తున సాగింది. మొదటగా మాజి పార్లమెంట్ సభ్యులు, ఎపి యస్ ఆర్టీసీ చైర్మన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పరిషత్తు హాలు మచిలీపట్నం నందు జరిగిన సమావేశంలో అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్ ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్ ఉష , కృష్ణా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రావణి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, కృష్ణాజిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు తాతినేని న శ్రీ రామ్ బిజెపి పార్టీ నాయకులు పంతం గజేందర్ ఎన్జీవో ఆకూరి శ్వేతా ,పుప్పాల రాము, వాలంటీర్లు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):** బాలల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొటికలపూడి, కాచవరం మండల ప్రాథమిక పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి ప్రధానం చేశారు. డాక్టర్ కాళేశ్వరరావు విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి మాలిని మాట్లాడుతూ దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టమని వారే భావిభారత నిర్మాతలని గాఢంగా విశ్వసించేవారని ఆయన పుట్టిన రోజు ను బాలల దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బహుమతులు అందజేసిన దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి నరేంద్ర సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ధీమంత్ సాయి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు, వృద్ధులకు అన్నదానం

**అన్నదానం చేసిన టీడీపీ నేత గరికపాటి శివ**



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తనయుడు వసంత ధీమంత్ సాయి జన్మదిన వేడుకలను కొండపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొండపల్లి మున్సిపాలిటీలో శ్రీ విద్యా సేవాసంస్థ లోని దివ్యంగ విద్యార్థులకు, ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వృద్ధులకు టీడీపీ నేత గరికపాటి శివ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ముందుగా కేకు కట్ చేసి యువనేత ధీమంత్ సాయి కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల..

**మచిలీపట్నం నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**సనాతన దర్మం కోసం నూతన పాలకవర్గం అంతకరణ శుద్ధితో పనిచేయాలి అని ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. స్థానిక కొజ్జిలిపేట లో వెంచేసివున్న శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొనకళ్ళ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేవుడి సేవ చేయడం ఎంతో అదృష్టం అని అటువంటి అదృష్టం ఈ కమిటీ దక్కింది అన్నారు. ఆలయ చైర్మెన్ లంకిశెట్టి నీరజ మిగిలిన 9మంది ధర్మ కర్తలను కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లు నీలిమ సత్కరించి వారిని అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు కు అగ్రస్థానం ఇస్తుంది అనటానికి 10 ధర్మకర్తలు లో 6 మహిళలు ఉండడం గర్వకారణం అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది అనడానికి ఈ దేవాలయం చైర్మెన్ లంకిశెట్టి నీరజ ఉదాహరణ అన్నారు. సీనియర్ న్యాయవాది లంకశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కొనకళ్ళ బుల్లయ్య, లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ ,పల్లపాటి సుబ్రహ్మణ్యం పుప్పాల ప్రసాద్, మ రకాని పరబ్రహ్మం ,మున్సిపల్ కార్పరేటర్లు సమతా



కీర్తి,అనిత సుధాకర్ అర్బన్ బ్యాంకు అధ్యక్షులు దిలీప్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్ కరెడ్ల సుశీల, జనసేన నాయకులు , గడ్డం రాజు, దేవాలయం ఇ. ఓ మాధవిలత పాల్గొన్నారు. పలువురు కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు నూతన ధర్మ కర్తలను ఘనంగా సన్మానించారు.

## చక్కెర వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు.

**ఆహార నియమాలతో మధుమేహంను నియంత్రణ చేయవచ్చు..... జిల్లా అందత్వ నివారణ అధికారి భానుమూర్తి.**




**మచిలీపట్నం నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ మధుమేహం వ్యాధి దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో శుక్రవారం నేత్ర వైద్య విభాగంలో చక్కెర వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ భానుమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో మధుమేహ వ్యాధి అత్యధికంగా ప్రజలను బాధపెడుతుందని అన్నారు. భారత దేశంలో ఎక్కువమంది ప్రజలు మధుమేహం వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. అత్యధిక శాతం మధుమేహం వ్యాధి ఉండడానికి కారణం ప్రజలు తీసుకునే ఆహార అలవాట్లు అని అన్నారు. ముఖ్యంగా, పిండి పదార్థాలను ఎక్కువ తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధి రావడానికి అత్యంత అవకాశం ఉందన్నారు. మధుమేహ వ్యాధి మన శరీరంలో డ్యామే జ్ చేసే అవయవాలలో ప్రధాన అవయవం కళ్ళు అన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులలో కంటి రెటీనా పొర ప్రభావితం అవుతుందని, రెటీనా పొర యందు రక్తము లీక్ కావడం, ఊడిపోవడము జరిగే ప్రమాదం ఉందన్నారు. డయాబెటిక్ రెటినో పతి నాలుగు దశలలో ఉంటుంది అని, ఇది మొదటి దశలో మనము గుర్తించగలిగితే కంటి చూపు పోయే ప్రమాదం నుంచి రక్షించబడవచ్చు అని తెలిపారు. నేత్ర వైద్య విభాగాధిపతి ఆచార్య గీతా ఓ పి కు వచ్చిన రోగులకు మధుమేహం వ్యాధి గురించి రోగులకు కూలంకషంగా వివరించారు. జిల్లా అంధత్వ నివారణాధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి భానుమూర్తి, డయాబెటిక్ రెటినోపతి రాకుండా పలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య విభాగ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కూకట్ పల్లి,నవంబర్ 14వార్తాప్రభ** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జగద్గిరిగుట్ట చౌరస్తా ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి బాణా సంచా పేల్చి సం బరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్దమ్మ ఆశీస్సులతో శుభాకాంక్షలు తెలిపిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల మల్లేష్ ఉపాధ్యక్షులు దొర పెల్లి పరుశరాములు,మంజెల యాదగిరి, బొల్లం యాకయ్య, భాష పాక యాదగిరి, నాగుల శ్రీను, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**విస్సన్నపేట నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలలో బాలల దినోత్సవం సం దర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. 150 మంది పాల్గొన్న ఈ కార్యక్ర మంలో సిద్ధార్థ చైర్మన్ మేడా మోహనరావు మేడా హర్ష దీప్తి ప్రిన్సిపాల్ వి రమణ కుమార్ తదితరులు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రారంభంలో జవహర్ లాల్( చాచా) నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## అభినందనలు వెల్లువ



**కూకట్ పల్లి,నవంబర్ 14(వార్తాప్రభ)**ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి,ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా విజయ సారధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## తలసీమియా వ్యాధిగ్రస్త బాలుడికి సాయం అందించిన మైత్రి ఫౌండేషన్.



**మచిలీపట్నం నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**బందరు మండలం పోలాటితిప్ప గ్రామానికి చెందిన మోకా సురేష్ కుమారుడు చిరంజీవి మోకా హర్ష (వయసు 8 సంవత్సరాలు) గత ఎనిమిదేళ్లుగా థలసీమియా అనే తీవ్రమైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతూ చెన్నై ఎం.జి.ఎం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ చిన్నారికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బిఎంటి) తప్ప శాశ్వత పరిష్కారం లేదని తెలిపారు. ఈ శస్త్రచికిత్సకు దాదాపు ?23 లక్షలు ఖర్చు అవుతుందని కుటుంబానికి వివరించారు. ఈ భారీ బరువును భరించేందుకు కుటుంబానికి సాయం అత్యవసరమైంది. ఈ నేపథ్యంలో, మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ తమ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి, తమ వంతు సామర్థ్యంతో ?10,000 ఆర్థిక సహాయం హర్ష తండ్రి మోకా సురేష్ కి అందజేసింది. అధ్యక్షులు వేణు కుమార్ మాట్లాడుతూ "చిన్నారి హర్ష పరిస్థితి ఎంతో బాధాకరం. డాక్టర్లు బిఎంటి మాత్రమే మార్గమని, ఖర్చు సుమారు ?23 లక్షలు అవుతుందని చెప్పారు. మైత్రి ఫౌండేషన్ సామర్థ్యానికి తగ్గట్టు తమ వంతు సహాయం అందించారు. హర్ష త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఇలాంటి పిల్లలకు సమాజం కలిసి తోడుంటే వారి భవిష్యత్తు వెలుగుతుంది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఏ.ఆర్.కే. వరప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, సభ్యులు సుధీంద్రకుమార్, వెంకటరమణ, ఉమామహేశ్వర్ రెడ్డి, మోకా రవి తదితరులు పాల్గొన్నారు.

## భార్య పై అనుమానంతో ఉన్మాదిగా ప్రవర్తించిన భర్త.



**మచిలీపట్నం నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శ్రీనివాస్ నగర్ కు చెందిన చంద్రకళ, సాంబయ్య అనే దంపతులకు గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరి పండంటి జీవితానికి ఇద్దరు సంతానం. వివాహం చేసుకున్నప్పటినుండి భర్త ఏదో ఒక విధంగా భార్య చంద్రకళను వేధిస్తూనే ఉన్నాడు. ఇటీవల వేధింపులు తారాస్థాయికి చేరాయి. అత్త మంగమ్మ మాటలు విని అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో వేధిస్తున్నాడు భర్త. సేకరించిన సమాచారం ప్రకారం శ్రీనివాస్ నగర్ కు చెందిన చంద్రకళ అనే మహిళ పట్ల భర్త సాంబయ్య అనుమానంతో ఉన్మాదిగ ప్రవర్తించాడు. (అనుమానం పెనుభూతం) అత్త మంగమ్మ మాటలు విని భర్త సాంబయ్య కత్తి తో కాల్చి నడుము, తొడలపై వాతలు పెట్టాడు... అరుపులు బయటికి వినిపించకుండా అత్త నోరు నొక్కి వేసింది. కేకలు బయటికి వినిపించకుండా అత్త సహాయంతో భర్త వేధించి వాతలు పెట్టడం స్థానికులను కంటతడి పెట్టించింది.... వాతలే కాకుండా వీపుపై, చేతులు, కాళ్ల పై సుత్తితో దాడి చేసి సైకోగా ప్రవర్తించాడు. భార్య తన తల్లిదండ్రులకు చెప్పి భర్త ఉన్మాదాన్ని ఎక్కడ బయట పెడుతుందోనని భయంతో ఇంటిలో పెట్టి తలుపులకు తాళం వేసి జాగ్రత్త పడ్డారు... అత్త ,భర్త చెర నుండి భార్య ఎలాగోలా తప్పించుకొని విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీనితో తల్లిదండ్రులు బాధితురాలుకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. భర్త సాంబయ్య, అత్త మంగమ్మపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## డాన్ బోస్కో స్కూల్ లో ఘనంగా బాలల, వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు

***వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం***






**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని గుంటుపల్లి డాన్ బోస్కో సీ బీ ఎస్ సీ పాఠశాలలో బాలల దినోత్సవం, వార్షిక క్రీడా దినోత్సవ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరెస్పాండెంట్ ఫాదర్ జార్జ్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించటం ప్రత్యేకత అని, పాటలతో పిల్లల్లో చుకుదనం, మానసిక శారీరక ఎదుగుదల ఉంటుందని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ సందీప్ మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని నెహ్రూ కు పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, ఆయను అందరూ ముద్దుగా చాచా అని పిలిచే వారిని తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాతిగా వస్తుందని అన్నారు. పిల్లలు ఉత్సాహంగా క్రీడలలో తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు స్టేట్ బోర్డ్ ప్రిన్సిపల్ ఫాదర్ ప్రకాష్ తో కలిసి అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించినసంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి

# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం




**కుత్బుల్లాపూర్, నవంబర్ 14, (వార్తా ప్రభ)** : కార్తీక మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కోటి దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా పల్లకి సేవ,సాంస్కృతిక కార్యక్రమాలకు,శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కార్తీకమాసంలో కుత్బుల్లాపూర్ గ్రామవాసులే గాక, చుట్టుపక్కల కాలనీ, బస్తీల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో రోజు ఉదయం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి విచ్చేసి పరమశివునికి జరిగే అభిషేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటుంటారని. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరిని ఆ బోలా శంకరుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, ముఖ్య అర్చకులు తిరుమల కృష్ణ చైతన్య, అర్చకులు రామానుజాచార్యులు, నేరెళ్ల మోహనాచార్యులు, హరిప్రసాద చార్యులు, నందు స్వామి, రాఘవాచార్యులు, మనోహర్ శాస్త్రి, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘు రాములు గౌడ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, కుంట వేణు ముదిరాజ్, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, వారి కుటుంబ సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘనవిజయం.

***జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.***



**జవహర్ నగర్, నవంబర్ 14:(వార్తా ప్రభ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల ప్రజాపాలన కు ప్రజలు ఇచ్చిన ఈ అఖండ తీర్పే నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గల్లంతవుతాయని జోష్యం చెప్పారు. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు అభివృద్ధికి మలుపు అన్నారు.ఆరు గ్యారంటీ పథకాలు అఖండ విజయాన్ని సాధించి పెట్టాయని భవిష్యత్తులో తెలంగాణ మరో సింగపూర్ సిటీ అయినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయి, బింగి సతీష్ గౌడ్, కృష్ణ గౌడ్, అనంతలక్ష్మి, రజిత గోపాల్, గండి సునీత, సునీత, మట్ట శ్రీనివాస్, బూడిద వెంకటేష్, రమేష్ చారి, గజ్వేల్ శంకర్, మిట్టు, నాయకం భాస్కర్ పటేల్, సుమన్, అనిల్, రఫీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాయామం తో మధుమేహ వ్యాధి అదుపు

***డాక్టర్ కాంబ్లేస్ నిర్మత హెల్త్ కేర్, వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ కాంబ్లే***




**హైదరాబాద్ : నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆహార నియమాలతో పాటు వ్యాయామం చేయడం వల్ల మధుమేహ వ్యాధిని అదుపు చేయవచ్చని మీర్జల్‌గూడలోని డాక్టర్ కాంబ్లేస్ నిర్మత హెల్త్ కేర్, వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ కాంబ్లే ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా డయాబెటిస్ దాని సమస్యలు, ఏ డీ జీ రన్ ఫర్ 7 రైడ్ ఫర్ 21 సమస్త నిర్వాహకులు మిలింద్ కాంబ్లే అన్నారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్జాల్ గూడ లోని డాక్టర్ కాంబ్లెస్, నిర్మాత హెల్త్ కేర్ నిర్వాహకులు డాక్టర్ ప్రజ్ఞ కాంబ్లే ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నివారణకై అవగాహన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి జిల్లాకు చెందిన మిలింద్ కాంబ్లే %ూా.ఇ.జీ%. రన్ ఫర్ 7 నిర్వాహకులు మిలింద్ కాంబ్లే ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఒత్తిడి తగ్గించి ఆహార నియమాలు పాటిస్తూ ప్రతిరోజు సుమారు 40 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే మధుమేహ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. వైద్యులు చెప్పిన సలహాలు సూచనలు పాటిస్తూ సమయానికి ఔషధాలు సక్రమంగా వేసుకుంటే మధుమేహ వ్యాధి నియంత్రించవచ్చని తెలిపారు. ప్రస్తుత ఒత్తిడి ఉన్న ఈ రోజులలో వయస్సుతో సంబంధం లేకుండా మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు దీనిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోహైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్‌కు చెందిన శ్రీ రవీందర్ సైక్లిస్టుల బృందానికి నాయకత్వం వహిస్తున్నారు, శ్రీ సురేష్ పాండే, శ్రీ మను, శ్రీ జ్ఞానేశ్వర్, శ్రీ గణేష్, శ్రీ బాలకృష్ణ మొదలైన వారు ఉన్నారు.రన్నర్లు శ్రీ నాగబుష్ణం........... బోస్టన్ మారథాన్‌కు ఎంపికయ్యారు, శ్రీ సుందర్, శ్రీమతి మహేశ్వరి, మస్త్. సాత్రమాట్, మస్త్.రిషిమొదలైనవారు మరియు రైడర్ శ్రీమతి సుచిత్రఫిట్‌నెస్ ఫ్రీక్ శ్రీ ఉదయ్‌మిస్టర్ సత్యనార్యణ, శ్రీ రిషి, శ్రీ సోల్మోన్‌రాజ్ తదితరులు మధుమేహాన్ని జయించడానికి అవగాహన కార్యక్రమాన్ని వ్యాప్తి చేయడానికి పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు.



**కూకట్ పల్లి, నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు బాలానగర్ డివిజన్ లో కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భారత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా మేయర్ పీఠం కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంధ్ శేఖర్, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ మెంబర్ జిల్లా శివ, మైనారిటీ నాయకుడు అక్రమ్,తిరుపతయ్య యాదవ్,పుట్టపగ రాము, సురేందర్, రాము సాగర్, పీటర్,నాగరాజు యాదవ్,ఇమ్రాన్,శ్రీకాంత్ ముదిరాజ్,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లుపంచుకున్నారు.

# 100 కోట్ల ప్రజా జీవితాలలో మధుమేహ వ్యాధి ప్రభావం చూపుతుంది

***సేవాతత్పరులు తాడిబోయిన రామస్వామి యాదవ్***



**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):** ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ సమీపమున గల పి.జె.ఆర్ స్టేడియం లో ఉచిత మధుమేహ, రక్తపోటు మరియు పల్స్ పరీక్షలు సిటిజన్ హాస్పిటల్స్,నల్లగండ్ల వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీన 170 దేశాలలో మధుమేహ వ్యాధి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు మరియు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఈ వ్యాధి సుమారు వంద కోట్ల ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతోంది. మధుమేహం మనం తీసుకునే ఆహారం నుండి ఉత్పత్తి అయ్యే గ్లూకోజును ప్రాసెస్ చేయడంలో మరియు వినియోగించుకోవడంలో శరీరము విఫలమయ్యే రుగ్మతే డయాబెటిక్ వ్యాధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్,జనార్ధన్,నారాయణ,శ్రీనివాస నాయక్,శంకర్ మరియు హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

# కిన్నెరాస్టీల్ సెంటర్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

- అంగన్వాడి సెంటర్లో పండుగ వాతావరణం
- పిల్లల ఆటపాటలతో టీచర్లలో ఆనందం
- హాజరైన తల్లులు,సెక్టార్ సూపర్వైజర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి,స్థానిక అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ డే వేడుకలు శుక్రవారంనాడు హర్షోల్లాసాల మధ్య జరిపారు. కిన్నెరాస్టీల్ సెంటర్ ప్రాంగణం చిన్నారుల సందడిగా మారింది.చిన్నారులు తమ టీచర్లకు పాటలు, కవితలు, స్కిట్స్‌తో శుభాకాంక్షలు చెప్పిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. చేతులతో చేసిన చిన్న కార్డులు, పువ్వులు అందజేస్తూ టీచర్లపై ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు.పిల్లల అమాయకపు ఆటపాటలు టీచర్ల ముఖాల్లో చిరునవ్వులు పూయించాయి.ఈకార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన తల్లులు తమపిల్లల ప్రదర్శనలపై ఆనందం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లల్లో వచ్చిన మార్పులను గుర్తు చేసుకుంటూ టీచర్ల సేవలను ప్రశంసించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న చుంచుపల్లి సెక్టార్ సూపర్వైజర్ సీత టీచర్ల సేవలను కొనియాడుతూ, చిన్నారుల మానసిక శారీరక అభివృద్ధిలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని అన్నారు. పిల్లలను ప్రేమతో మలిచే అంగన్వాడీ టీచర్లు కుటుంబానికి రెండో ఆశ్రయం వంటివారని పేర్కొన్నారు.చిన్నారులకు మిఠాయిల పంపిణీతో వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో కిన్నరస్టిల్,వెంకటేశ్వర కాలనీరామాంజనేయకాలనీ టీచర్లు గున్నమ్మ,రజిని,సావిత్రి, ఆయాలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కి వ్యతిరేకంగా విజయవంతంగా మానవహారం కార్యక్రమం




**జగద్గిరిగుట్ట, నవంబర్ 14, (వార్తాప్రభ)** : మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా శుక్రవారం జగద్గిరిగుట్ట బస్టాప్ లో అఖిలపక్ష పార్టీల నాయకులు, బస్తీ కమిటీల నాయకులు విద్యార్థుల ఆధ్వర్యంలో మానవహారాన్ని నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుట్ట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ రెడ్డి హాజరై ప్రజల సహకారం తో జగద్గిరిగుట్టలో గంజాయిని నిర్మూలించడానికి పనిచేస్తామని, గంజాయి ఆరోగ్యాన్ని పాడు చేయడమే కాకుండా సమాజంలో అశాంతిని సృష్టిస్తుందని, గంజాయి కి ఎక్కువగా విద్యార్థులు, యువకులు అలవాటు పడుతున్నారని దానికి ముఖ్య కారణం ఒత్తిడి, పని భారం, తల్లిదండ్రులు వారిని సరిగ్గా పట్టించుకోకపోవడం, చదువు లేకపోవడం లాంటి కారణాలని కాబట్టి గంజాయి కి అలవాటు పడకుండా ఉండాలంటే చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొంటే ఒత్తిడిని తట్టుకోగలుగుతారని, గంజాయి కి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలను కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఇంకా చైతన్యవంతం చేసి జగద్గిరిగుట్టలో గంజాయి లేకుండా చేయాలని, జగద్గిరిగుట్టలో ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలు అఖిలపక్ష పార్టీల నాయకులు కలిసి స్వచ్ఛందంగా చేయడం ఒక మంచి ముందడుగు అని రానున్న రోజుల్లో కూడా గంజాయికి వ్యతిరేకంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ,సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్య మండల అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, సాయి పంతుల, జనసేన అధ్యక్షుడు సతీష్, టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సాజిద్ ,సోషల్ వర్కర్ చికిలే మధుబాబు, హెల్పింగ్ హార్ట్స్ విజయ్, ప్రజానాట్యమండలి బాబు,వివిధ బస్తీల నాయకులు సదానందం, ఖయ్యాం ,సాయిలు, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి ,వెంకటేష్, కుమారస్వామి, అరుణ్, పవన్ రెడ్డి, ప్రవీణ్, జార్జ్, క్యాబ్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, త్రివేణి ,సరిత, ఇంద్ర, జయ, యువజన నాయకులు కీర్తి, వంశీ ,జంబు శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మానవహారం కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం అక్రమం

***బారాస నేత రవీందర్ యాదవ్***




**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా విజయం సాధించిందని శేరిలింగంపల్లి యువ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించి ఓట్లు వేయించుకున్నారు అని మండిపడ్డారు.ఈ ఎన్నిక రౌడీయిజంతో జరిగిందని విమర్శలు గుప్పించారు.ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రవీందర్ యాదవ్ తెలిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు అని కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందని తీవ్ర విమర్శలు చేశారు.ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ గెలుపు అసలు గెలుపే కాదని,నైతికంగా బీఆర్ఎస్ పార్టీ గెలిచింది అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో మరింతగా జనంలోకి వెళ్తాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై ప్రజా పోరాటాలు చేస్తాము అని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

# నీటి కాలుష్యానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గం పరిధిలోని 14 గ్రామాలకు త్రాగునీరు అందించే పంపు హౌస్ లో బూడిద నీరు కలవకుండా నివారణ చర్యలు తీసుకోవాలని- సురక్షిత మంచినీరు ద్వారా ప్రజా ఆరోగ్యం కాపాడాలని కోరుతూ కొండపల్లి బ్యాంక్ సెంటర్ లో సిపిఎం కొండపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బూడిద నీరు త్రాగిన ప్రజలకు వైరల్ ఫీవర్, డయోరియా ప్రబలే అవకాశం ఉందని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విటిపియస్ బూడిద నీరు పంపు హౌస్ లో కలవటం వల్ల ప్రజల ప్రాణాలు ఆరోగ్యం తీవ్ర నష్టం జరుగుతుందని దీని పై పంపు హౌస్ లో కలవకుండా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండపల్లి సిపిఎం పట్టణ కార్యదర్శి యం మహేష్, కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, ఎస్ కె బాషా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ డయాబెటిక్ సందర్భంగా పిల్లలకు షుగర్ టెస్ట్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):** అంతర్జాతీయ డయాబెటిక్ డే సందర్భంగా కొండపల్లి క్రాంతి హై స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ వి ఆర్ కె నగర మహిళ ఆధ్వర్యంలో పిల్లలకు షుగర్ టెస్ట్ లు నిర్వహించారు. సుమారుగా 100 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారి షుగర్ లెవల్ ను బట్టి తగిన సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ వి.ఆర్.కె నగర్ మహిళ ప్రెసిడెంట్ జయ గుణ అధ్యక్షత వహించగా జిల్లా క్యాబినెట్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ గంగా విజయవాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డయాబెటిస్ ఒత్తిడి కారణంగా కూడా వస్తుందని, పిల్లలు ఒత్తిడి నియంత్రించుకోవాలని సూచించారు. 9, 10 తరగతుల విద్యార్థినులకు హిమోగ్లోబిన్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9, 10 తరగతుల విద్యార్థినులకు హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అమ్మాజీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చెందిన పసుపులేటి సంతోషకు భారత ఐకానిక్ అవార్డు




**హైదరాబాద్, నవంబర్ 14, (వార్తాప్రభ)** : హైదరాబా ద్‌కు చెందిన ప్రసిద్ధ విద్యావేత్త పసుపులేటి సం తోష, సంతోష అకాడమీ వ్యవస్థాపకురాలు, విద్యాం˘ంగంలో విశిష్ట సేవలకు గాను భారత్ ఐకానిక్ అవార్డు 2025 అందుకున్నారు. ఈ పురస్కారం అక్టోబర్ 31న మైసూరులో జరిగిన కార్యక్రమంలో ట్వెల్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో, సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ మరియు చీఫ్ ఎడిటర్ దీపక్ టేటర్ జైన్ చేతుల మీదుగా అందజేశారు. సంతోష అకాడమీ విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. ఆమె శిష్యులు పసుపులేటి శ్రుతి కీర్తి (2 అక్టోబర్ 2014) పసుపులేటి శేష సాయి చంద్ర (10 మే 2016) ఇద్దరూ జ్యాకీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సో స్థానం సంపాదించారు. శ్రుతి కీర్తి కేవలం 1 గంట 12 నిమిషాలు 29 సెకండ్లలో 101 రకాల రూబిక్స్ క్యూబ్స్ పరిష్కరించి రికార్డు సృష్టించగా, శేష సాయి చంద్ర నవంబర్ 9, 2025న తమిళనాడులోని సిర్కాళీలో వ్యక్తిగత ప్రపంచ రికార్డు సాధించాడు. సంతోష అకాడమీలో అబాకస్, రూబిక్స్ క్యూబ్, ఫోనిక్స్, హ్యాండ్‌రైటింగ్, వేదిక్ మ్యాథ్స్ పాఠాలు బోధించబడుతున్నాయి. దేశ విదేశాల నుండి విద్యార్థులు ఈ తరగతులకు హాజరవుతుండగా, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. పసుపులేటి సంతోషకు దక్కిన భారత్ ఐకానిక్ అవార్డు, ఆమె విద్యార్థులు సాధించిన ప్రపంచ రికార్డులు, ఆమె విద్యారంగంలో చూపిన అంకితభావానికి గర్వకారణంగా నిలిచాయి.

# పాత్రికేయుల వన సమారాధన ఉట్టిపడ్డ ఆధ్యాత్మిక శోభ



**కాకినాడ నవంబర్ 14: :(వార్తా ప్రభ ప్రతినిధి)** యావత్ దేశ ప్రజలందరూ ఎంతో పవిత్రంగా చేసే మాసం కార్తీక మాసం. అటువంటి పవిత్ర కార్తీక మాసంలో సీనియర్ పాత్రికేయుడు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో పాత్రికేయులు కాకినాడలో కులమత తారతమ్యం లేకుండా ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక వన సమారాధన నిర్వహించారు. కార్యక్రమంముందుగా ఉసిరి చెట్టు వద్ద పూజాది కార్యక్రమాలు చేసి అనంతరం సహ ఫంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ చుట్టుపక్కల గ్రామీణ పాత్రికేయులు కూడా పాల్గొని భోజనాలు చేసి, కార్తీక వన సమారాధన అంటే ఈ విధంగా ఉండాలనే రీతిలో నిర్వహించారు. ఈ మధ్యన చాలామంది కార్తీకమాసం వన సమారాధన భోజనాలు అంటే కుల సమారాధన భోజనాలుగా తయారు చేశారు. వాటికి అతీతంగా జర్నలిస్టులందరూ కార్యక్రమాన్ని నిర్వహించడంతో జర్నలిస్టులను ప్రతి ఒక్కరూ ప్రభాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు తంగిశెట్టి మధుసూధనరావు పాత్రికేయులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వి.ప్రకాశరావు, గుండు శ్రీనివాసరావు, కనపర్తి లీలమోహన్, సాయి సుబ్బారావు, రమేష్, స్వామి,రఘు తదితర పాత్రికేయ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు

**ప్రత్యేక పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన బాలలు**



**చేజర్ల నవంబర్ 14 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగినది.అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో బిల్లుపాడు కొలప నాయుడుపల్లి చేజర్ల ఆదురుపల్లి మరియు బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించి విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.పిల్లలందరికీ ప్రత్యేక పోటీలు నిర్వహించడం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక వంటలు వంటివి విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నెహ్రూకి పిల్లలు అంటే ఎంత ప్రేమో విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించి వారికి చాక్లెట్లు పంచిపెట్టారు.విద్యార్థినీ విద్యార్థుల కు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఎంపీపీ ఎస్ చేజర్ల మెయిన్ పాఠశాలలో "బాలల దినోత్సవం "సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఎంఆర్సి స్టాఫ్ భవిత కేంద్రంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న నాయి బ్రాహ్మణ శ్రేణులు..



**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** నాయీ బ్రాహ్మణులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలోని పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఆధ్వర్యంలో ఉన్న కాంప్లెక్సుల్లో నాయీ బ్రాహ్మణులకు షాపులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ నుంచి అందిన ప్రతిపాదనల మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన మెమోలను కూడా బీసీ సంక్షేమ శాఖ గురువారం విడుదల చేసింది. 1996 లోని జీవో 13 ను అనుసరించాలని.. కలెక్టర్లు, కార్పొరేషన్లు, మున్సిపల్ అధికారులకు ఉత్తర్వుల్లో సూచించింది. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసు (ప్రజావేదిక) నందు శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పోతురాజు, వెంకట ప్రాణేశ్వరరావు, వర ప్రసాదరావు, దుర్గారావు సి హెచ్, కె. శ్రీనివాసరావు, కె. శ్రీకాంత్, పి. రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి దత్తత చేసుకోండి !



**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ అర్బన్ ఏరియా పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ 1 అండ్ 4 అంగన్‌వాడి సెంటర్ల నందు జాతీయ దత్తత అవగాహన మాసం -2025 అనే కార్యక్రమం పై అవగాహన సదస్సుని ఏరియా పరిధిలోని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం పై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఏ. జయంతి మాట్లాడుతూ మాతృత్వం ఒక వరం అది లేని వారికి ప్రభుత్వం ఒక గొప్ప అవకాశాన్ని కల్పించింది అదే "జె.జె. యాక్ట్ 2015 సెక్షన్ 80 & 81 ప్రకారం ప్రభుత్వం చట్టబద్ధంగా దత్తతు ఇవ్వడం జరుగుతుంది. దీనిని మనం ఆన్‌లైన్ లో ఒక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని అవకాశం కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్, హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** భారతదేశ మొదటి ప్రధాన మంత్రి చాచా జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే జరుపుకోవడం మనందరికీ తెలిసినదే. ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం నెహ్రూ చౌక్ సెంటర్ వద్ద కల వారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, జాయింట్ సెక్రటరీ చలువాది మోహన రావు, కార్యదర్శి నందమూరి పద్మజ, కార్యవర్గసభ్యులు సామి రామమోహనరావు, ఘంటా చంద్రశేఖరరావు, మానవతాసభ్యులు యార్లగడ్డ సుధారాణి, శైలజ, సునీతలు, ఇతర మానవతాసభ్యులు పాల్గొన్నారు.

## విశ్వభారతి హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు




**పెడన,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మంచి లక్ష్యముతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని స్థానిక విశ్వభారతి హై స్కూల్ నందు శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలోప్రిన్సిపల్ ఏ గౌరీ ప్రసాద్ పేర్కొన్నారు. తొలుత జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు.విద్యార్థులు ప్రదర్శించినా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ మధు ఉపాధ్యాయనిలు మాధురి షాహిన్ నవత నీరో షా పాల్గొన్నారు

## పోడు గ్రామంలో ప్రజాదర్బార్



**పెడన,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం పోడు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల వద్ద అర్జీలు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మార్కెట్ యార్డు చైర్మన్ తులసి రావు కూడా పాల్గొన్నారు

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

● మండల లీగల్ సెల్ అథారిటీ గుడివాడ వారి ఆధ్వర్యంలో విద్యాలయ ఇం. మీ. హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి. అరుంధతి




**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పుట్టగానే ప్రతి మనిషి చట్టపరిధిలోకి వస్తారనీ.. ఈ క్రమంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరని అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (ఎ.జె.ఎఫ్.ఎమ్) డి. అరుంధతి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడివాడ వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి అరుంధతి మాట్లాడుతూ నేటి విద్యార్థులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ.. నేటి బాలల రేపటి పౌరులని ఈ క్రమంలో విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యను మించిన ఆస్తిలేదనీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలనీ సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలనీ ఆకాంక్షించారు. తొలుత ప్యానల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాలల చట్టాలు, హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి అరుంధతి విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ కమిటీ సభ్యులు సాయిగణేష్, కమలామృతం తదితరులు ఎస్సై గౌతమ్ కుమార్, విద్యాలయ ప్రిన్సిపల్ బి విజయభాస్కర్ మరియు హై స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు భావితరాలకు సోపానాలు

-గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్







**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక పార్క్ రోడ్ లోని షాగు లాబ్ చాంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను టిడిపి సీనియర్ నాయకుడు చేకూరు జగన్మోహన్రావు, తెలుగు యువత కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి గ్రంథాలయ అభివృద్ధి ప్రోత్సాహకులు రాజీవ్ కుమార్ జీవావత్ లు ప్రారంభించారు. ముందుగా వారు చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ ఏ కృష్ణమోహన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా గ్రంథాలయాలు సమాజ వికాసానికి తన వంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విచిత్ర వేషధారణ పోటీలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్, గ్రంథాలయ అధికారి ఎం.వి.డి.టి నగేష్, తెలుగు భాష వికాస సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది బీడీసీ సిబ్బంది వీ సునీత డి. ఆశాజ్యోతి పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు.. :** గుడివాడ మండలం చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అట్లూరి రమణ ప్రసాద్, చౌటపల్లి గ్రామ టిడిపి ఇంచార్జ్ విచ్చేసి గ్రంథాలయాల్ని పిల్లలు వినియోగించుకుని ప్రజ్ఞా వంతులుగా తయారవ్వాలని సూచించారు. తదుపరి పిల్లలకి చాచా నెహ్రూ జీవిత చరిత్ర వివరించి బిస్కెట్లు చాక్లె ట్లు పంచి సభ విరమించడం అయింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకుడు జీ రత్నచంద్ర, జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు, స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**గుడివాడ -రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయం నందు.. :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మొదటి రోజైన శుక్ర వారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో తుమ్మల సుబ్బారావు ఐదో వార్డు టిడిపి ఇన్చార్జ్ పొట్లూరు వెంకటేశ్వర రావు జీ వినోద్ కుమార్ రెడ్డి షణ్ముఖ అవిర్నినేని వెంకటేశ్వరరావు, మూడేడ్ల సూర్యనారాయణ, నిల్లా సాయి కృష్ణ లు పాల్గొన్నారు. తొలుత విద్యార్థినీ విద్యార్థులకు ఆట లు పోటీలు నిర్వహించటమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి శాంతి గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక మాస పూజలు.. శరన్నవరాత్రి అన్న సమారాధన





**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక కొత్తపేట శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేద పండితులు హేమంత రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో ఉసిరి, తులసి బృందావన సహిత లక్ష్మీనారాయణ స్వామి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు కైకాల శ్రీనివాసరావు దంపతులు, కొట్టే హరీష్ దంపతులు పీటలపై కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానంలో శరన్నవరాత్రులు వైభవంగా ముగియడం మరియు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నేడు సమారాధన నిర్వహించినట్లు వేద పండితులు హేమంత రవికుమార్ తెలిపారు. అనంతరం భక్తులకు టిడిపి యువ నాయకుడు పంచకర్ల మహేష్, మరియు దేవస్థాన కమిటీ పెద్దలు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ పెద్దలు పెద్ది కిషోర్ పెద్ది రమణ మచ్చా ఉమాలు, మొగసాల రాజు, ఎల్లయ్య, డిల్లీరావు, పిడుగు మల్లేశ్వరరావు, గుణపర్తి సత్యం, కొత్తపేట యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ బాల కనకదుర్గా అమ్మవారి దేవస్థానం నందు.. :** గురువారం ఉదయం 12 గంటలకు గుడివాడ 9వ వార్డులో వేంచేసిన శ్రీ బాల కనకదుర్గా అమ్మవారి దేవస్థానం నందు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మరియు ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ నాయకులు గునుకుల వినోద్, నీల సాయి కృష్ణ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావికాస్‌లో బాలల దినోత్సవం, త్రిపుల్ అవార్డుల సంబరం



**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక విద్యావికాస్ హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను మరియు ఇదే సంవత్సరంలో పాఠశాలకు లభించిన మూడు ప్రతిష్టాత్మక పురస్కారాలను పురస్కరించుకుని 'త్రిగుణోత్సవం'ను అత్యంత వైభవంగా నిర్వహించారు. 'గురుదేవోభవ పురస్కారం', 'రాష్ట్ర శ్రేష్ఠ విద్యాసేవా పురస్కారం', మరియు 'డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారం' లభించడం ఈ వేడుక యొక్క ముఖ్యాంశం. ఈ మూడు అవార్డులను ఒకే సంవత్సరంలో సాధించినందుకు గాను, పాఠశాల డైరెక్టర్ శ్రీ కొమ్మినేని సాంబశివరావు గారిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రుల తరఫున ఘనంగా సన్మానించారు. గౌరవ సలహాదారు, డైరెక్టర్ వెల్లంకి సాంబశివరావు మరియు విద్యా విభాగం డైరెక్టర్ వెల్లంకి రేష్మా చౌదరి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యావికాస్ వ్యవస్థాపక డైరెక్టర్ ముప్పాళ్ల సుబ్బారావు ఆదర్శాలు, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం ఫలితంగానే ఈ ఏడాది మూడు ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయని, చిన్నారులే పాఠశాలకు, దేశానికి భవిష్యత్తు అని బాలల దినోత్సవం సందర్భంగా రేష్మా చౌదరి పేర్కొన్నారు. ప్రాథమిక తరగతి విద్యార్థులు వినాయకుని స్తుతి, విద్యావికాస్ పాఠశాల పాట 'చిరు చిరు నవ్వుల' నృత్య ప్రదర్శనలు, ఇంగ్లీష్/తెలుగు పాటలు, మరియు 'బ్లూమ్స్' పిల్లలు నాలుక మడత ప్రదర్శనలతో అలరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ విభాగం ప్రధానోపాధ్యాయులు చాట్రగడ్డ నాగ మల్లేశ్వరరావు, పి.డి. ఆశీర్వాదం, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసీమ ఆటో కన్సల్టేంట్స్, ఫైనాన్స్ అసోసియే సన్ అధ్యక్షునిగా గణేష్




**అమలాపురం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ది కోనసీమ ఆటో కన్సుల్టేంట్స్, ఫైనాన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా వంకాయల శ్రీనివాసరావు, అధ్యక్షులుగా చిక్కాల గణేష్, ఉపాధ్యక్షులు గా కుడుపూడి రామకృష్ణార్జున్,కార్యదర్శిగా సుంకర రమేష్, ట్రెజరర్ గా గంధం శ్రీను ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. స్థానిక వాసర్ల గార్డెన్స్ లో కార్తీక వన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు, మిత్రులు దుస్సాలువా, పూలమాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కన్సుల్టేంట్స్, ఫైనాన్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించాలి..

-కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు



**గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** విభిన్న ప్రతిభావంతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కోరారు. శుక్రవారం మచిలీపట్నంలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ కార్యాలయంలో ఏడి కామేశ్వరరావు అధ్యక్షతన వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ మాట్లాడుతూ డిసెంబర్ 3 ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో చేయవలసిన కార్యక్రమాలను సంఘాల ప్రతినిధులకు తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం ద్వారా రావలసిన సంక్షేమ పథకాలు త్వరతిగతిన అందేల చర్యలు తీసుకోవలన్నారు. నాగరాజు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి మరియు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కామేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ విభిన్న సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## స్కూల్స్ నందు 17 నుండి 26 వరకు ఆధార్ క్యాంప్ లు




**పెనుగంచిప్రోలు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని పంచాయతీ లు మరియు సచివాలయాల పరిధిలో వున్న స్కూల్ నందు ఈ నెల 17 నుండి 26 వరకు ఆధార్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. శ్రీను తెలిపారు.విద్యాశాఖ లో పాఠశాల లు కాలేజీలు అంగన్వాడీ కేంద్రాల లో పెండింగ్ లో వున్న విద్యార్థుల వివరాలు ఆయా పాఠశాల ప్రధానోపాద్యాలు లకు గ్రామపంచాయతీ కార్యాదర్శులు తెలిపి వివరాలు తెలుసుకొని పెండింగ్ లో వున్న పనులు పూర్తి చేయాలని ఎం పి డి ఓ. శ్రీను తెలిపారు.ఈ ఆధార్ క్యాంప్ లు 17-18 తేదీలల్లో పెనుగంచిప్రోలు -1.,అనిగండ్లపాడు - 1,నవాబుపేట లలో,,19-20 తేదీల్లో పెనుగంచిప్రోలు -2 అనిగండ్లపాడు - 2.కొనకంచిల లో... 21-22 తేదీల్లో పెనుగంచిప్రోలు -3,.గుమ్మడిదుర్రు సోబ్బాయి గుడెం లలో...24 -25 తేదీల్లో ముచ్చింతాల లింగాగుడెం, శనగపాడు లలో....26 తేదీ శివాపురం ముళ్లపాడు, వెంగనాయకుని పాలెం లలో ఆధార్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్డులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు కానుములు శాఖ గ్రంథాలయంలో



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ కు గ్రామ సర్పంచి శ్రీమతిఎన్నిక పల్లి సీతమ్మ జ్యోతి ప్రజ్వలన గావించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ మాట్లాడుతూ నెహ్రూ మన దేశానికి చేసిన ససేవలు అనిర్వచన నెహ్రూకి బాల బాలికలు అంటే చాలా ఇష్టమని. అందుకే ఆయనను చాచా నెహ్రూ అంటారని ఆయన జన్మదిన సందర్భంగా నే బాలల దినోత్సవం గా జరుపుకుంటారని అని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, కోపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ శ్రీ దాన్నే దుర్గారావు, మాజీ సర్పంచ్ చింతల అప్పారావు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ పద్మజ, ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ వాహిని మరియు రానా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్, రెడ్డి శ్రీనివాసరావు. గార్లు పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించగా , గ్రంథ పాలకుడు గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని అందరికీ ఉపయోగపడే 25 వేలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు మీల్స్ టేబుల్స్ బహూకరణ



**పోడూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** చింతలగరువు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ముందుగా భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కి చెందిన కీ.శే. మామిడిశెట్టి ధర్మారావు గారి జ్ఞాపకార్థం, వారి కుమారుడు కీ.శే. మామిడిశెట్టి బాబూరావు గారి పిల్లలు క్రాంతి కుమార్ మరియు చైతన్యలు పాఠశాల విద్యార్థుల కోసం ఎంతో మమకారంతో నాలుగు బేబీ మీల్స్ టేబుల్స్ మరియు పదహారు బేబీ చైర్స్ ను మామిడిశెట్టి భద్రయ్య చేతులు మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ కి అందించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు యస్ యం.సి సభ్యులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఛాయను అభినందించారు.

# గ్రంథాలయాలు నిశ్శబ్ద విజ్ఞాన భాండాగారాలు..

● యువత విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలి ● శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభ లో భాగంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్ ,శాసనసభ్యులు సెంట్రల్ నియోజకవర్గం బోండా ఉమామహేశ్వరరావు విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించడమైనది . తదుపరి శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలతో కూడిన భవనాల కంటే చాలా ఎక్కువగా అవి మన సమాజంలోని ప్రతి ఒక్కరికీ జ్ఞానం, సృజనాత్మకత మరియు అవకాశాల యొక్క డైనమిక్ కేంద్రాలు అని, అవి కేంద్రీకృత అభ్యాసానికి నిలయాలు అన్నారు. నేటి వేగవంతమైన, డిజిటల్ ప్రపంచంలో, లైబ్రరీ ఏకాగ్రత, అధ్యయనం మరియు ప్రతిబింబం కోసం ఒక ప్రత్యేకమైన, నిశ్శబ్ద స్థలాన్ని అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో 33 వ డివిజన్ వర్కింగ్ ఇంచార్జ్ గౌ. శ్రీ గార్లపాటి విజయ్ కుమార్ గారు, డివిజన్ ప్రెసిడెంట్ గౌ . శ్రీ నాలం కోటేశ్వరరావు గారు, శారద జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ గౌ. శ్రీ లుక్కా శ్రీధర్ గారు, ఏకేటిపి హై స్కూల్ హెచ్.ఎం గౌ. శ్రీ ఉమర్ అలీ , ప్రశాంతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌ. శ్రీమతి . నసీమా బేగం , గౌ. పి. కృష్ణ ప్రసాద్ గారు ,గ్రంథాలయ సిబ్బంది కే.కే ప్రణీత, డి. మానస, డి ఉదయ్ కిరణ్ ,విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు విచిత్ర వేషధారణ పోటీ నిర్వహించి బహుమతులు అందజేయడమైనది. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కె.వి. ఆర్.ఎస్.ప్రసాద్ వందన సమర్పణ తో ముగించడమైనది.

# ఆధునిక దేవాలయాలే గ్రంథాలయాలు

-ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఠాగూర్ గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజాభివృద్ధికి వ్యక్తి అభివృద్ధికి పుస్తక పట్నం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు ఆధునిక దేవాలయాలు అయినటువంటి గ్రంథాలయాల ఆవశ్యకతను ఆధునిక తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృష్ణాజిల్లా రచయితల సంఘ కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్ర మాట్లాడుతూ పిల్లలు పెద్దయ్యాక ఏమి అవ్వాలి అన్నా ఆలోచన ఉంది అది పెద్దలకు కూడా తెలియజేయాలి. తల్లితండ్రులు అదే మార్గంలో అదే మార్గంలో చదువుకోవాలి.కాబట్టి ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి తను ఏం అవ్వాలి అన్న ఆలోచనతో చదువుకోవాలని తెలియపరిచారు. ఇంకొక గౌరవ అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ నేలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను అందిస్తున్నాయని ఠాగూర్ గ్రంథాల యం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఈ లైబ్రరీని ఆశ్రయించి చదువుకున్న విద్యార్థులు మెగా డీఎస్సీలో 20 మంది పైగా కొలువు సాధించారు అలాగే కానిస్టేబుల్ ఉద్యోగంలో 20 మంది పైగా ఉద్యోగాలు సాధించారు అని ఇంకా ఎస్సై ,రైల్వే, బ్యాంకింగ్ రంగంలో కూడా ఉద్యోగాలు సాధించారని కాబట్టి విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి మంచి స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. అనంతరం చిన్నారులు విచిత్ర వేషధారణలో అతిథులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో చంద్రిక యుపిఎస్సి ట్రైనర్, గ్రంథాలయాధికారిణి కే రమాదేవి, సిబ్బంది జి ఉమారాణి, వై ధనలక్ష్మి, డి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఫణి బాబు, దుర్గమ్మ ,సునీత, బ్రైట్ మైండ్స్ అధ్యక్షురాలు స్వాతి పూర్ణిమ, వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు.

# ఇళ్ళు మేము కట్టాము ప్రారంభోత్సవాలు మీరు చేశారు

-టిడిపి ప్రజా ప్రతినిధులను ఎద్దేవా చేసిన వైసీపీ సర్పంచ్ లు



**పెడన,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలో గృహాలను మేము నిర్మిస్తే ప్రారంభోత్సవాలు మీరు చేశారని వైసీపీ సర్పంచులు ఎద్దేవా చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని ఇళ్లు కట్టారో చెప్పాలనిసర్పంచ్ లు దావు భైరవలింగం గరికపాటి రామానాయుడు గుడిసేవ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గృహనిర్మాణ శాఖపై జరిగిన చర్చలో సభ్యుల మధ్య వాదనలు జరిగాయి. జడ్పిటిసి అర్జా నగేష్ సర్పంచులకు సమాధానమిచ్చారు. ఇళ్ళను గత ప్రభుత్వంలో పూర్తి చేయలేక పోయినందున తాము అధికారులకు వచ్చిన తర్వాత చేశామని సమాధానం ఇచ్చారు. గతంలో పెండింగ్ బకాయిలను కూడా తాము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నగేష్ చెప్పారు. మండల వ్యవసాయ శాఖ అధికారి జెన్ని మాట్లాడుతూ ఇప్పటివరకు 35% కోతలు పూర్తయ్యాయని అన్నారు. మండలంలో 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వీటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. భారీ వర్షాలకు 33 శాతం పడిపోయి-ఎన పొలాలను నమోదు చేసుకున్నామని తెలిపారు.అయితే లబ్ధిదారుల వివరాలను సచివాలయాల్లో ఎందుకు పెట్టలేదని రామానాయుడు ప్రశ్నించారు. కొంకేపూడిలో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని భైరవలింగము విమర్శించారు. ఇంకా మరికొన్ని శాఖలపై సమీక్ష జరిగింది. మరికొన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి గైర్హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నర్సింహులు ఎంపీడీఓ అరుణకుమారి ఐసిడిఎస్ సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు సర్పంచులు పూరీళ్ల దుర్గాభవాని జోగి వెంకటలక్ష్మి పరసా లక్ష్మి ఎంపీటీసీలు బొల్లా కుమార్ అంకెం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు అవశేషాల ప్రభావం శరీరంపై పడకుండా జాగ్రత్త వహించాలి -ఏడిఏ యమ్.శ్రీనివాసరావు

● కుంటముక్కల గ్రామంలో పొలంబడి





**జి.కొండూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పురుగు మందు అవశేషాలప్రభావం మానవ శరీరంపై పడకుండా జాగ్రత్తలు వహించాలని మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యమ్. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుంటముక్కల గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరి బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు వరి పంటలను ఆశించే చీడపీడలు, పురుగు మందులు వాటి ప్రభావం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఏడిఏ శ్రీనివాసరావు ప్రధానంగా పురుగు మందుల అవశేషాలు మానవ శరీరంపై ఏ విధంగా ప్రభావం చూపుతాయో చిత్రపటం గీచి రైతులకు వివరించడం జరిగినది. పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతు సోదరులు తెలియజేశారు. తప్పని సరిగా మాస్కు ధరించాలని, చేతులకు గ్లౌజులు ధరించాలని, ముఖంపై పురుగుమందులు పడకుండా కళ్ళజోడు ధరించాలని, విచక్షణ రహితంగా ఎరువులు మరియు పురుగు మందులు వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి,టీడీపీ జి. కొండూరు మండల మాజీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్,విఏఏ లు, రైతులు, పాల్గొన్నారు.

# నెహ్రూ ని ఆదర్శంగా తీసుకోవాలి - డా.కె.అప్పారావు

-యల్.బి.ఆర్.సి.ఇ, మొరుసుమిల్లి లో ఘనంగా బాలల దినోత్సవం





**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** శాంతిదూత మాజీ ప్రధాని నెహ్రూని ఆదర్శంగా తీసుకోవాలని యల్.బి.ఆర్.సి.ఇ.ప్రిన్సిపాల్డా.కె.అప్పారావు అన్నారు. కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో యల్.బి.ర్.సి.ఇ కళాశాల,కాలేజీ దత్తత గ్రామమైన మొరుసుమల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనం గా బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కబడ్డీ మరియు మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని, చదువుతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.నెహ్రూని ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు పోటి ప్రపంచంలో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ పోటిలకు విద్యార్థిని విద్యార్థుల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివహరిప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, శాంతికి చిహ్నమైన నెహ్రూ ను అలాగే ఆయన వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం పోటీలలో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్, స్కూల్ హెచ్.యమ్ వర ప్రసాద్ అభినందనలు తెలియచేసి బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమములో కళాశాల మానేజ్మెంట్ మరియు యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఇన్ ఛార్జ్ యస్ .ఉమామహేశ్వర రెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశాజ్యోతి లో చలసాని ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 14 (వార్తాప్రభ) :** బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని ఆశాజ్యోతి లో కృష్ణా మిల్క్ యూనియన్ విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశాజ్యోతి లోని దివ్యాంగ బాల బాలికలకు పాలు ,బిస్కెట్లు,కేకు,అరటి పండ్లు అందజే శారు. చలసాని ఆంజనేయులు ఆశాజ్యోతి లోని ఒక బాలికను గతంలో దత్తత తీసుకున్నారు. ఆ బాలికను ఎత్తుకొని ముద్దాడారు. అనంతరం సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు చలసాని రాజా పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చలసాని పూర్ణ బ్రహ్మయ్య, ఝాన్సీలక్ష్మీ దంపతులు ముందుగా 5,000/- వేల రూపాయలు ఆశాజ్యోతి సెక్రెటరీ మరీదు మాధవీ లత కు అందించారు. ఆశాజ్యోతి త్వరకి తన వంతు పెద్దమొత్తంలో సహాయం అందిస్తామని పూర్ణ బ్రమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి వ్యవస్థాపకులు మారీదు వెంకట స్వామి, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు చలసాని హనుమాన్ చౌదరి , యలమంచిలి శ్రీరామ చంద్రమూర్తి, పాలడుగు శ్రీధర్,త్రిపురనేని సత్యన్నారాయణ, హనుమంతు నాగేశ్వరరావు,దావులూరి భగవాన్,శౌంతి నాగరాజు,గుమ్మడి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు .

# సిడ్నీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు





**గన్నవరం/పెద్దఅవుటపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లిలోని సిడ్నీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిల్డ్రన్స్ డే (బాలల దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ యాక్టివిటీస్ (క్రీడా కార్యకలాపాల) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఎల్.కె.జీ నుండి 7వ తరగతి వరకు విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాలలో ప్రతిభను కనబరిచి, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు. విజేతలకు బహుమతులను క్లాస్ టీచర్స్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడ్నీ స్కూల్ ప్రిన్సిపాల్ మార్గ రైట్, స్కూల్ టీచర్స్, స్కూల్ సిబ్బందితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి, చిల్డ్రన్స్ డేన చిరస్మరణీయంగా మార్చాయి.

# గ్రామాభివృద్దే - దేశాభివృద్ధి






**గుంటూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** గ్రామాలు పచ్చగా ఉంటే దేశం అభివృద్ధి పదంలో ముందుకు వెళ్తుందని, గ్రామభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకంగా ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టి జె పి ఎస్ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం తెలియచేశారు. గత వారం రోజులనుండి ఎన్ ఎస్ ఎస్ వాళ్ళు చల్లావారిపాలెంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఈరోజు ముగింపు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి విచ్చేసిన గౌరవ అతిధి గుంటూరు జిల్లా భూగర్భ జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ వందనం మాట్లాడుతూ ప్రతి ఒక్క వాన చినుకుని చెప్పారు. అంతే కాకుండా నీటిని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ముఖ్యంగా యువత నీటి ఆవశ్యకత గురించి తెలుసుకుని సమాజంలో ప్రజలకు నీటి ప్రాధాన్యతని గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ బాధ్యత గా నీటి సంరక్షణ చేయాలని చెప్పారు. తరువాత అందరితో నీటి ఆవశ్యకత గురుంచి ప్రతిజ్ఞ చేశారు.గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబ శివరావు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలెంటర్స్ చేసే సేవలు అమూల్యమైనవని చెప్పారు. గత వారం నుండి మొదటి రోజు మెడికల్ సర్వే, రెండవ రోజు మెడికల్ క్యాంపు, మూడవ రోజు మొక్కలు నాటే కార్యక్రమం, నాల్గవ రోజు మత్తు పదార్దాలు నివారణ కార్యక్రమం, ఐదవ రోజు సి పి ఆర్ శిక్షణ, ఆరవ రోజు ప్రకృతి వైపరీత్యాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏడవ రోజు నీటి ఆవశ్యకత వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ తెలియచేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ వైస్ ప్రెసిడెంట్ టి శంకర్, టి జె పి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, గ్రామ సచివాలయ సెక్రటరీ శ్రీ సత్యానంద్, ఎన్ ఎస్ ఎస్ లీడర్స్ కోటేశ్వరరావు, విస్సీ, మస్తాన్, షారుణ్, ఐశ్వర్య, నిఖిత మరియు 50 మంది వాలెంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్కూర్ సెయింట్ ఆంథోనీస్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం





**ఆత్కూర్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూర్ గ్రామంలోని సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని (చిల్డ్రన్స్ డే) అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొవిజినల్ సుప్రియర్ సిస్టర్ ఆర్తి హాజరయ్యారు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేకంగా ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల నృత్యాలు, స్కిట్‌లతో సందడి ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ స్కూల్ ఉపాధ్యాయులందరూ బాలలను ఉత్సాహపరిచేందుకు ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు,స్కిట్లను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు చేసిన ఈ ప్రదర్శనలు పిల్లలను ఎంతగానో అలరించాయి. అనంతరం, విద్యార్థుల కోసం వివిధ గేమ్స్, యాక్టివిటీస్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడాంశాలలో, ఆటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

# బాలికలకు హనుమాన్ జంక్షన్ ఎస్బిఐ శాఖ సైకిళ్లు అందజేత



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** అప్పనవీడు జిల్లా పరిషత్ హై స్కూల్ లొ ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవం మరియు జవహర లాల్ నెహ్రూ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ స్టేట్ బ్యాంక్ ఎడిబి వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద అప్పనవీడు జడ్పీ హైస్కూల్లో పేద విద్యార్థులలో ప్రతిభ చూపిన ముగ్గురు బాలికలకు బ్రాంచ్ మేనేజర్ జి రామారావు సైకిళ్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని పుష్పావతి మాట్లాడుతూ ఆడపిల్ల చదువు అవనికి వెలుగని, ఆడపిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థితికి రావాలి సూచించారు మండల విద్యాశాఖ అధికారి పెదపాడు 1 సబ్బితి నరసింహామూర్తి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మోగంటి లక్ష్మీ దుర్గ,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ పరమేశ్వరి, పి సత్య కుమారి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్ర రావు, గారపాటి విజయకుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎం పి లు లేని వ్యవస్థను ఊహించలేం



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ నల్లూరి రామారావు కొబ్బరి తోటలో గ్రామీణ వైద్యులం ఆత్మీయ కలయిక వనమహోత్సవం ఆర్ఎంపి డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బి వెంకట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గ్రామీణ వైద్యులు వారి కుటుంబ సభ్యులతో ఈ వనమహోత్సవంలో పాల్గొని ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా గడిపారు. ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ టి డి జనార్దన్ మాట్లాడుతూ భారతదేశంలో ఆర్.ఎం.పి లు లేని వ్యవస్థను ఊహించలేమని వీరి అవసరం రాష్ట్రానికి, భారతదేశానికి ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పరంగాను ప్రైవేట్ పరంగాను క్వాలిఫైడ్ వైద్యులు ఎంతమంది ఉన్నా ఇంకా అనేక గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి వైద్య సేవలు అందటం లేదని కావున గ్రామీణ వైద్యులు లేకుంటే నిరుపేద బడుగు వర్గాలకు వైద్య సేవలు అందవన్నారు. పగలనకా రాత్రనక ఎండనక వాననక ఎంత కుగ్రామమైన అందరికీ అందుబాటులో ఉండేది గ్రామీణ వైద్యులేనన్నారు. వారికి ఇంకా నైపుణ్యం పెంచుతూ తగు శిక్షణ ఇప్పించి ప్రభుత్వ గుర్తింపు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్ని సంఘాలు ఉన్నా అందరూ ఐకమత్యంతో ఉంటే ఇది సాధ్యమవుతుందన్నారు. మరో అతిథి, ఆంధ్రప్రదేశ్ పీఎంపీ ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ నేటికీ అనేక గ్రామాల్లో 60 నుంచి 70% గ్రామీణ వైద్యులే ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. వీరు ప్రభుత్వాల ఎన్నికల సమయంలో అనేకమంది ప్రజాప్రతినిధుల గెలుపు ఓటములను ప్రభావితం చేయగలరని పేర్కొన్నారు. అలాగే సంఘం రాష్ట్ర ఫెంపా అధ్యక్షులు జీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు నైపుణ్యంతో వృత్తి నిర్వహిస్తూ రాబోవు తరానికి నైతిక విలువలు నేర్పించాలన్నారు. ఈ క్రమంలో పెంప వ్యవస్థాపక అధ్యక్షులు, టి రాజా సిద్ధార్థ, సతీష్, తపన ఫౌండేషన్ అధినేత, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా లీగల్ అడ్వైజర్ మేడిశెట్టి పాములు, మేడి వ్యాలీ హాస్పిటల్ అధినేత పి ఆర్ చక్రవర్తి, మహిళా కమిటీ చైర్మన్ ఎన్ . సుగనేశ్వరి,చప్పిడి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎన్ ఎల్ రావు, ఎం. సుధాకర, ఎం ఉపేంద్ర రెడ్డి, ఎస్ రత్న శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాంబాబు, జిల్లా ట్రెజర్ కె రంగా రావు, పి.జార్జి బాబు, మురళీకృష్ణ, శివరామకృష్ణ, ఎంవి రాజు తదితరులు పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188